బాధిత కుటుంబాలకు ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



కేతేపల్లి మండలకేంద్రానికి చెందిన మట్టిపల్లి మణిదీప్ అనారోగ్యంతో భాదపడుతు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.21లక్షల ఎల్‌ఓసీని వారి కుటుంబ సభ్యులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశం శనివారం అందజేశారు. కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ పంచాయతీపరిధిలోని గంగదేవిగూడెం గ్రామానికి చెందిన జక్కలి మమత అనారోగ్యంతో భాదపడుతు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌వోసీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

వసతి గృహాల్లో ఏటీడీఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెద్దవూర



మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహం, గిరిజన బాలుర స్పెషల్ హస్టల్, పులిచర్ల బాలుర హస్టల్ వసతి గృహలను శనివారం జిల్లా ఏటీడీఓ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల బస చేసే గదులు, మరుగుదొడ్లు, వంటగదిలో వండిన భోజనం, కూరలు పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఉపాధ్యాయులను వార్డెన్లను, విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధికారి విలేకరులతో మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.విద్యార్థులు ఇష్టంతో చదివి సమాజానికి మంచి గుర్తింపు తీసుక రావాలని సూచించారు. ఈ ఈయన వెంట వార్డెన్లు బాలకృష్ణ,అహల్య, సుధాకర్,శ్రీనివాస్ వున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి



కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వివిఎస్ గార్డెన్స్‌లో సీపీఐ(ఎం) మాడ్గులపల్లి మండల మహాసభలు సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, తంగెళ్ల నాగమణి అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని అధికారంలోకి వచ్చిన గత పదేండ్ల కాలంలో పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన లౌకికతత్వ వ్యతిరేక కార్యకలాపాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేసి ప్రజల పైన భారాలు మోపుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలపైన, ధళితులపైన దాడులు జరుగుతున్నప్పటికీ ప్రధాని మోడీ నోరు విప్పకపోవడం బాధాకరమైనటువంటి అంశం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాదాపు 8 రాష్ట్ర ప్రభుత్వాలను అక్రమంగా పడగొట్టిందని, రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ అధికారంలోకి 6 గ్యారంటీల అమలు అంశంతో వచ్చిందన్నారు. పూర్తి స్థాయిలో వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారపూరితమైన చర్యల వల్లనే అధికారం కోల్పోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అటువంటి తప్పిదాలు చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో సమస్యల పైన పార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఎప్పటికప్పుడు పై కమిటీ పిలుపులను అమలు పరచాలని గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. సీపీఐ(ఎం) మాడ్గులపల్లి మండల నూతన కమిటీని 17 మందితో ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మూడోసారి రొండి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, గడగోజు వెంకటాచారి, ఎర్ర కన్నయ్య, పతాని శ్రీను, బొమ్మకంటి అంజయ్య, ఊరుగొండ శ్రీను, బొంగర్ల వెంకటయ్య, అయితగోని విష్ణు, కేసాని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమస్తం సాధ్యం

- కలెక్టర్ నారాయణరెడ్డి
- ప్రత్యేక చొరవతో రూపుమారిన రెసిడెన్షియల్ పాఠశాల

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్



గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని ఆయన తపన. ఎందుకంటే తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నాడు కాబట్టి చదువు విలువ ఆయనకు బాగా తెలుసు. ఆయన మరెవరో కాదు మన నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. నిత్యం పరిపాలన వ్యవహారాలలో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లాకు వచ్చిన వెంటనే విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే తను ఎక్కడ పర్యటనకు వెళ్లినా తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను తనిఖీ చేయడం ఆయన అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో గత నెల 24 న నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడలో ఉన్న ప్రభుత్వ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఆరోజు ఆయన పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో పెచ్చులూడిపోయి, రంగులు వెలిసిపోయి, వైర్లు వేలాడుతూ, కిటికీల పక్కనే ఉన్న ముళ్ల పొదలు, టాయిలెట్ నీరు బయట పారుతు, కిచెన్ సరిగా లేక, క్లాస్ రూమ్ లలో సరైన బెంచీలు, వసతులు లేక, అలాగే విద్యార్థులకు యూనిఫామ్, చదువుకునేందుకు పుస్తకాలు,దుప్పట్లు లేని సమస్యలు దర్శనమిచ్చాయి. అంతేకాక భోజనం సైతం నాణ్యతగా లేక, మెనూ ప్రకారం భోజనం లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఆ రోజు విద్యార్థులే జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. ఇవన్నీ చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ తక్షణమే పాఠశాల పరిస్థితులలో మార్పులు రావాలని, పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని, టాయిలెట్లు మరమ్మతులు చేయించడమే కాకుండా, వేలాడుతున్న వైర్లను సరిచేసి ట్యూబ్ లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయించి, కలర్లు వేయించి విద్యార్థులకు సరిపడా భోజనం ఏర్పాటు చేయాలని, బట్టలు, పుస్తకాలు వెంటనే ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. వీటిని అమలు చేయకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి అయినందున కలెక్టర్ విద్యార్థుల బాధలను అర్థం చేసుకొని విద్యార్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు, పాఠశాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని అధికారులకు కాకుండా సిసికి బాధ్యతలను అప్పగించారు.కాగా తాను ఇచ్చిన హామీ ఎంతవరకు అమలు అయ్యిందో తెలుసుకునేందుకు తిరిగి కలెక్టర్ శనివారం బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. అయితే గత నెలకి, ఈ నెలకు పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి.పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుండి అన్ని వైపులా మార్పు స్పష్టంగా కనిపించింది. మధ్యాహ్న భోజనం సమయంలో తనిఖీకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో భోజనం గురించి ఆరా తీయగా, గతంలో కంటే ఇప్పుడు భోజనం బాగా పెడుతున్నారన్న సమాధానం విద్యార్థుల నుంచి వచ్చింది. అంతే కాక పాఠశాలలోని అన్ని తరగతి గదులు, పైఅంతస్తులోని హాలు మరమ్మతులు, వైర్లు సరి చేయించి అన్ని గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, రంగులు వేయించడం, అలాగే టాయిలెట్స్ మరమ్మతులు చేయించి వంటగది శు భ్రంగా ఉండడం గమనించిన కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తాము అడిగిన వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించి బాగా చదువుకునేందుకు అవకాశాలు కల్పించిన కలెక్టర్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పాఠశాలలో ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటే చేయాలని, విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని, అప్పుడే వారు బాగా చదువుకుంటారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. అయితే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపరిచే విధంగా కలెక్టర్ చొరవ తీసుకోవాలని జిల్లాలోని అన్ని వర్గాల నుండి డిమాండ్ వినిపిస్తుంది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యులు పొనుగోటి అంజన్‌రావు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



బాల్యవివాహాల రహిత జిల్లాగా నల్లగొండలో తీర్చిదిద్దుతామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యులు పొనుగోటి అంజన్‌రావు అన్నారు. శనివారం ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ భవన్‌లో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగరాజు అధ్యక్షతన మహిళ, శిశు సంక్షేమ శాఖవారి భాగస్వామ్యంతో బాల్య వివాహల రహిత జిల్లాగా చేసేందుకు జిల్లాస్థాయి కన్సల్టెన్సీ సమావేశము వివిధ లైన్ డిపార్ట్మెంట్స్‌తో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల్యవివాహల నిరోధక చట్టం ఏర్పడి 18 సంవత్సరాలు అవుతున్న నేటికి బాల్య వివాహాలు జరగడం దురదృష్టకరమన్నారు. బాల్యవివాహాల నిర్మూలన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయుడకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలతో జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు.బాలల సంక్షేమ సమితి జిల్లా చైర్మెన్ చింత కృష్ణ మాట్లాడుతూ జరగబోయే బాల్యవివాహాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ లైన్ సర్వీస్ కు సమాచారం అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల లైంగిక వేధింపులు, బాలల అక్రమరవాణా నాలుగు అంశాల మీద పనిచేయుటకు ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, స్వచ్ఛంద సంస్థలు అధికారులు సమన్వయంతో పని చేద్దామన్నారు. సహాయ కార్మిక శాఖ అధికారి అరుణ మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలు పనిలో ఉన్నట్లు దృష్టికి వస్తే కార్మిక శాఖకు లేదా హెల్ప్ లైన్‌కు సమాచారం అందించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనులలో ఉన్నట్లయితే కార్మిక శాఖ దృష్టికి తెలపాలన్నారు. అనంతరం యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్ రాజ్ కార్యక్రమంలో పాల్గొన్నటు వంటి సీడీపీఓ లకు, సూపర్ వైజర్స్‌కు డీసీపీయూ స్టాఫ్ స్వచ్ఛంద ప్రతినిధులకు సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమసమితి సభ్యులు కొండ వెంకన్న, ఈద భాస్కర్, ఎర్రశివరాజ్, డీసీపీఓ గణేష్, సంస్థ జిల్లా కో ఆర్డినేటర్స్ మాధవిరెడ్డి, పర్వతాలు,శోభరాణి, ఏఎల్ఓ రాజు, ఏహెచ్‌టీయూ ప్రతినిధి యాదగిరి, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు సుమలత, నాగమణి, పగడాల నాగయ్య, పొదిల్ల శ్రీనివాస్, గౌతమ్‌రెడ్డి, మునీష్, హరీష్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ మహేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెల 30న పౌరహక్కుల దినోత్సవం జరపాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రతి నెల 30న పౌరహక్కుల దినోత్సవాన్ని జరపాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని మండలాలలో గ్రామపంచాయతీలో తహసిల్దార్, ఎస్సైలతో సమావేశం నిర్వహించి దళితులపై జరుగుతున్నటువంటి దాడులను గ్రామంలో వివక్షత, గుడిలోకి దళితుల ప్రవేశం దళితులపై జరిగే దాడులు, అత్యాచారాలను మహిళల పట్ల వివక్షతను అడిగి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదన్నారు. పట్టణ ప్రాంతాలలో ఇంటికి కిరాయి కోసం అడిగితే కుల ప్రాతిపదికన అద్దెకు ఇస్తున్నారని దళితలం ఎస్సీ కులం అని చెబితే ఇల్లు కిరాయికి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో గుడిలోకి దళితులు రానివ్వని పరిస్థితులు గ్రామాల్లో ఉన్నాయని అలాగే రచ్చబండ దగ్గర, దేవుని గుడిలో కానీ వివిధ రూపాలలో దళితుల పట్ల వివక్షత కనిపిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఇప్పటికి దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. దళితుల పట్ల వివక్షత చూపిస్తున్నారని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం పట్ల గౌరవం ఉందని చెప్పి దళితులను వివక్షకు గురిచేయడమే కాకుండా, అనేక రూపాల్లో అవమాన పరుస్తున్నారని చెప్పారు. దళితులో చదువుకొని కొంత మంచి స్థానాల్లో ఉన్న అక్కడున్న పై ఆధారులతో వివక్ష తపట్లేదన్నారు. ఆవు మూత్రానుకున్న విలువ మానవ సమాజంలో మానవుడైన దళితులకు లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య బొంగరాల వెంకటయ్య బొల్లంపల్లి పాపారావు దైవ జనార్ధన్ అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలలో అందరికీ అవకాశం కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం వేసే ఇందిరమ్మ కమిటీలలో అందరికీ అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.శనివారం నల్గొండ మండలం దొనకల్లు గ్రామంలో ఆపార్టీ గ్రామ శాఖ సమావేశం మంగ దొడ్ల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీలలో ఒకే పార్టీ వారిని కాకుండా అన్ని పార్టీల వారికి అన్ని కులాల వారికి ప్రాధాన్యత కల్పించి, కమిటీలలో నియమించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు ధరణి సమస్యలు, భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.మండలంలో అనేక గ్రామాలలో రోడ్లు దెబ్బతిని నడవడానికి వీలులేని పరిస్థితులలో ఉన్నాయని, రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దొనకల్లు గ్రామంలో వ్యవసాయ రైతులకు పోయే దారి లేక ఇబ్బందులు పడుతున్నారని,ఆ దారిని వెంటనే చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు మంగధుల యాదయ్య, నాయకులు మంగాదుర్ల కృష్ణయ్య, వెంకన్న, కొత్తపల్లి కృష్ణయ్య, నాగరాజు, సాంబయ్య, బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో పంట నేలకొరిగిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అకాలవర్షాలతో పంట నేలకొరిగిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ కమిషనరేట్లో ఉప సంచాలకులు విజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు లింగంగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరి పంట నేలకొరగడంతో ఆరుగాలం శ్రమించిన రైతు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూపాయలు 30 వేలు ఇవ్వాలని కోరారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసుకున్న రైతులకు ఈ అకాల వర్షం తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన వారి వివరాలు సేకరించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన శనివారం గూడూరు సమీపంలో చోటు చేసుకుంది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున 2.30గంటల సమయంలో 65 నుంచి 70 సంవత్సరాల వృద్ధురాలు నల్లగొండ నుంచి గుంటూరుకు వెళ్లే గుర్తు తెలియని వాహనం గూడూరు సమీపంలో ఉన్న ఐఓసి పెట్రోల్ బంక్ దగ్గరలో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు వంకాయ కలర్ చీర ఆకువచ్చ జాకెట్ ధరించి, తెల్లని జుట్టు కలిగి 5.3 అడుగుల ఎత్తు కలిగి ఉందన్నారు. మృతురాలి ఆమెకి తెలిసిన వారు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని అన్నారు. కాగా పంచాయతీ కార్యదర్శి లావూరి శ్రీను ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.

చంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-డిండి



డిండి మండలం వావిల్ కోల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పేర్వాల చంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం అని తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆయన దశదిన కర్మ సందర్భంగా శనివారం తన స్వగ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాని యాదవ్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్ నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో చంద్రారెడ్డి చేసిన సేవలను చిరస్మరణీయమైనవన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఎప్పటికీ ఆదర్శంగా నిలిచిపోతుందని అన్నారు. ప్రజా ప్రతినిధిగా, ఆదర్శ భావాలు కలిసిన గొప్ప వ్యక్తిగా, మానవతా వాదిగా ఆయన వ్యక్తిత్వం నేటి యువకులకు అనుసరణీయమైనదని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హనుమంతురెడ్డి, యాదగిరిరావు, మాజీ సర్పంచ్ దామోదర్ రావు, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, పులిచెర్ల గ్రామానికి చెందిన సాగర్ యాదవ్- మహేశ్వరి వివాహ మహోత్సవానికి శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు నడ్డి లింగయ్య యాదవ్, వీరబోయిన వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి, జిల్లా గిరిజన సంఘం నాయకులు రమావత్ రవినాయక్, టీఆర్ఎస్వి నాయకులు రవినాయక్, పొదిలశ్రీనివాస్, గ్రామస్తులు సత్యనారాయణ, జిల్లా కొండల్, నారబోయిన నారయ్య, గుండాల పాపయ్య, చాట్ల వెంకటయ్య, బొడ్డుపల్లి వెంకటయ్య, అద్దంకి రవి, రామకృష్ణా, మల్లయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ట్రైనీ సివిల్ సర్వీస్‌ల బృందం విశ్లేషణ

నవతెలంగాణ-దేవరకొండ



వివిధ రకాల సంక్షేమ పథకాల అర్బన్ డెవలప్‌మెంట్స్‌పై ట్రైనింగ్ సివిల్ సర్వీసెస్ బృందం శనివారం పట్టణంలో పర్యటించి పథకాలపై విశ్లేషణ చేశారు. పర్యటనలో భాగంగా ఎస్‌టిపి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్, మహిళా సంఘాల సభ్యులతో ఇంట్రాక్టింగ్ సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ ఆఫీసులో వివిధ సెక్షన్ అధికారులతో చర్చించి అభివృద్ధి విషయాలను తెలుసుకున్నారు. ఈ బృందం వెంట మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఏ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు నాయక్, టిఎంసి జగమంతు పాల్గొన్నారు.

రైతుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఉదయం 11:00 గంటలకు అడ్డగూడూరు మండలం మానాయకుంట లో జరిగే మూసీనది పరివాహక రైతాంగ ఆత్మీయ సమ్మేళనం సభ లో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు దండ అశోక్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు.హైదరాబాద్ నడిబొడ్డున ప్రవహిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ మూసీ వెంట ఉన్నటువంటి అనేక రకాలైన పరిశ్రమల నుండి వెలువడే విషపూరితమైన వ్యర్థాలు మూసీలో కలుస్తుండడం వల్ల దాని పరివాహక ప్రాంతాలలో ధాన్యం,కూరగాయలు, చేపలు అత్యంత విషపూరితమవుతున్నాయని తెలిపారు.దీంతో హైదరాబాద్ రంగారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా ల ప్రజలు అన్ని రకాలైన జబ్బులతో బాధపడుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వీటిని దృష్టిలో ఉంచుకొని మూసిని ప్రక్షాళన చేయాలని కంకణం కట్టుకున్నారని తెలిపారు.

అంత్యక్రియలకు హాజరైన నివేదితారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నాయనవానికుంట తాండకు చెందిన ధీరావత్ మస్తాన్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కంకణాల నివేదిత రెడ్డిశనివారం ఎస్ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో అంత్యక్రియల అనంతరం వచ్చిన బంధువులకు గ్రామస్తులకు భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపీ నాయకులు రమావత్ సుమన్ నాయక్, రవీందర్ నాయక్, సైదా నాయక్ ,శ్రీను నాయక్ ,శ్రీకాంత్ నాయక్, మోహన్ నాయక్‌లు పాల్గొన్నారు.

యాదయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని రావిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరగూడానికి చెందిన రాపోలు యాదయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ యాదయ్య భౌతికయానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తిగా తీసుకొని ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతుగా ఆర్థిక సాయం చేయాలనేదే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు మండల అధ్యక్షులు బీనపల్లి సైదులు , పీఏసీఎస్ డైరెక్టర్ డైరెక్టర్ వట్టికొట్టి వెంకటేష్,రావిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉడుత శ్రవణ్ కుమార్, తీగల స్వామి,వరికుప్పల వెంకన్న, ఉడుత శ్రీశైలం, సంపంగి చిరంజీవి, సంపంగి యాదయ్య, రాపోలు పల్లయ్య, రాపోల్ వెంకన్న పాల్గొన్నారు.

బంజారా సేవా సంఘం మండల అధ్యక్షునిగా సీతారాంనాయక్

నవతెలంగాణ-పెద్దవూర

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షునిగా మండలంలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని పుల్యాతాండకు చెందిన రమావత్ సీతారాం నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 25న నాగార్జున సాగర్‌లో జరిగిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గస్థాయి సమావేశంలోపెద్దవూర మండలం నుండి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈసందర్భంగా తనకు అధ్యక్ష పదవి ఇచ్చినటువంటి రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు శ్రీ ఇస్లావత్ రామచంద్రనాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబురావు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అంగోత్ భగవాన్ నాయక్ కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు ధనావత్ ధన్ సింగ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు జటావత్ రవి నాయక్,జిల్లా నాయకులు రమావత్ అశోక్ నాయక్, నియోజకవర్గ కార్యదర్శి రమావత్ రవి నాయక్, నియోజకవర్గ కోశాధికారి బానోతు సక్రు నాయక్ పాల్గొన్నారు.

సన్మానసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

నవంబర్ 3 న నకిరేకల్‌లో జరిగే బెల్లి యాదయ్య సన్మాన సభ - సాహిత్యం పరామర్శ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విశ్రాంత భాషోపాధ్యాయులు భీమిరెడ్డి సత్తిరెడ్డి అన్నారు. నకిరేకల్ లో శనివారం పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.బెల్లి యాదయ్యకు తత్త్వకవి ఉదారి నాగదాసు సాహిత్య పురస్కారం-2024 అవార్డు రావడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, విశిష్ట అతిథులుగా ప్రజా రచయిత దేవేంద్ర, ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేందర్‌రెడ్డి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాస్‌రెడ్డి, ఇటికల సురేందర్, మాద శివశంకర్, అబ్బగోని అశోక్, వి.బాలకృష్ణ, హర్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డుకు చెందిన లింగంపల్లి నీలమ్మ అనారోగ్యంతో మృతి చెం దారు. శనివారంఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు. అదేవిధంగా 8వ వార్డుకు చెందిన తండు లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

యాదవ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కేతెపల్లి: నేడు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరగబోయే యాదవుల సదర్ సమ్మేళనంకు యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్య యాదవ్ కోరారు. శనివారం యాదవుల సదర్ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య, యాదవ సంఘంమండల అధ్యక్షులు వీరబోయిన గురుస్వామి యాదవ్, బయ్యు అంజయ్య యాదవ్, భయ్యా ముత్తయ్యయాదవ్, జటంగి సైదులు, మున్న నవీన్ యాదవ్ పాల్గొన్నారు.



ఎల్‌టీ లైన్‌ను తొలగించాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల

గణపవరం వాగు బ్రిడ్జిపై ప్రమాదకరంగా ఉన్న 11కేవీ మరియు ఎల్‌టి లైన్లను వెంటనే తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గణపవరం వాగు వద్ద ప్రమాదకరంగా వున్న విద్యుత్ లైన్లను వారు పరిశీలించి మాట్లాడారు. వాగుపైన నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేయటంతో విద్యుత్ తీగల ఎత్తు తగ్గిందని చెప్పారు. చేతికందే ఎత్తులో తీగలు వేలాడటంతో వాగుపై నడిచే ప్రజలు భయపడు తున్నారని తెలిపారు. బ్రిడ్జిపై నుంచి వెళ్ళే స్కూల్ బస్సులకు, ట్రాక్టర్లకు, వరి కోసే యంత్రాలకు, జెసిబిలకు కరెంటు తీగలు తాకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. చేతికందే ఎత్తులో వున్న విద్యుత్ తీగలును తొలగించి లైన్‌ను హైట్ లేపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్‌కుమార్

నవతెలంగాణ-చివ్వెంల



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శైలజకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ. 8300 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్, పారా మెడికల్ యజమాన్యాలు స్వయంగా కళాశాలలు బంద్ పెట్టి ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం నిద్రపోతుందా అని మండిపడ్డారు. విద్యార్థులను విస్మరించిన ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గిరి, శ్రీను, మహేష్, శివ, మనోహర్ పాల్గొన్నారు.

అధిక ధరలను వెంటనే తగ్గించాలి

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి
- కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి
- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-మోతె



మోతె.

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపు మేరకు మోతె తహసీల్దార్ కార్యాలయం ముందు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 2024 ఎన్నికలలో అచ్చేదిన్ పేరుతో దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను మాత్రం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్ట పెడుతున్నారని విమర్శించారు. బిజెపి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్పొరేట్ శక్తులు ప్రజల సంపదను లూటీ చేస్తున్నారనిఅన్నారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్ల లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కేరళ సిపిఎం ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందిస్తుందని దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనికోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్. ఐ. నిర్మల, పద్మజలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణిసత్యనారాయణ, గుంటగాని యేసు ,నాగం మల్లయ్య, దోసపాటి శ్రీనివాస్,చర్లపల్లి మల్లయ్య, బానోత్ లచ్చిరాం, జంపాల స్వరాజ్యం,అండం వెంకటమ్మ,బానోతు రమేష్,ఉపేందర్,బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి:


తుంగతుర్తి.

పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శనివారం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ముందు నిరసన చేపట్టి వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. ఈ మేరకు దేశంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాటిని నివారించలేకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తూ వాళ్ళు చెప్పిన మాదిరిగా ధరలను పెంచుతూ సామాన్యులపై అనేక భారాలను వేస్తుందని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం ద్వారా నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలను పెంచకపోవడం పేద మధ్యతరగతి వర్గాలు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్,విష్ణుమూర్తి, ముత్తయ్య,దేవరాజ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నవతెలంగాణ-మఠంపల్లి

సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం ప్రతి ఏటా నిర్వహించే వీరారెడ్డి స్మారక మెరిట్ స్కాలర్షిప్ బహుమతి ప్రధానోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈసందర్భగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎం వి రమణ మూర్తి మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరముకు గాను మండలము లో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను,జ్ఞాపికలను,మెరిట్ సర్టిఫికేట్ లను అందజేసామన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బుమతులు లుగా 20వేలు, 15వేలు, 10వేల చొప్పున అందించటం జరిగిందన్నారు. పరిశ్రమతరుపున పరిసర ప్రాంతాలలో అభివృద్ధి కార్యమాలు చేస్తున్నామన్నారు. ఈకార్య క్రమంలో మండల విద్యాధికారి వెంకటాచారి, డిజిఎంహెచ్ ఆర్ హరిదాసు, డిప్యూటి మేనేజర్ హెచ్ ఆర్ వి.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-మద్దిరాల

మండలం కేంద్రంలోని మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ అమీన్ సింగ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం రాశుల తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మొద్దు అని తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే తీసుకువచ్చి ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఏపీఎం మైసయ్య సీసీ నాగార్జున్ రెడ్డి మహిళా సంఘంఅధ్యక్షురాలు లక్ష్మి మధు రైతులు ఉన్నారు.

మండల అభివృద్ధి సాధనే జేఏసీ లక్ష్యం

- జేఏసీ మండల అధ్యక్షులు భూపతి రాములు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని నెమ్మికల్‌లో పూర్ణిమ ఫంక్షన్‌హాల్లో శనివారం మండల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల జేఏసీ అధ్యక్షుడిగా ఎంపికైన సీనియర్ జర్నలిస్టు భూపతి రాములు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజా శ్రేయస్సు కోరే, ఆత్మకూర్ఎస్ అభివృద్ధిని కాంక్షించే సామాజిక ఉద్యమకారులందరూ ఒక సామాజిక ఉమ్మడి ఉద్యమ వేదిక జేఏసిగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆత్మకూర్ మండల అభివృద్దే లక్ష్యంగా జేఏసీ ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తుందనీ ప్రజల తరఫున గళం వినిపించే దిశగా జేఏసీ ఈ ప్రాంత ప్రజలకు సరైన విద్య, వైద్యం, రక్షణ పొందే విధంగా పాటుపడుతుందనీ ఆయన వ్యాఖ్యానించారు. జేఏసీ చేపట్టి ప్రజా సంక్షేమ సామాజిక కార్యక్రమాలకు అన్ని పార్టీలు ఉద్యమ సంఘాలు స్వచ్ఛంద సంఘాలు కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ మండల కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆత్మకూర్ ఎస్ జేఏసీ కమిటీ. మండల జేఏసీ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు భూపతి రాములు,గౌరవ సలహాదారు మరియు లీగల్ అడ్వైజర్‌గా న్యాయవాది దండ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కార్యనిర్వాకులు గా గంపల కృపాకర్, ప్రధాన కార్యదర్శిగా దొంతగానీ కరుణాకర్, కోశాధికారి మేడి కృష్ణ, సంస్కృతిక కార్యదర్శి గుండు వెంకన్న, అధికారిక స్పోక్ పర్సన్స్ భారీ అశోక్, పందిరి మాధవరెడ్డి, తగుళ్ళ జనార్ధన్ యాదవ్, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, కిరణ్, సుందర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు సామాజిక చైతన్య వేదికలు

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు

నవతెలంగాణ-కోదాడటౌన్



గ్రంథాలయాలు సామాజిక చైతన్య వేదికలని వాటిని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా వంగవీటి రామారావు నియామకమైన సందర్భంగా శనివారం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావు ఎంతో కాలంగా నిబద్ధతతో పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీ బలోపేతానికి విశిష్ట సేవలందించారని వారి సేవలకు తగిన గుర్తింపుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి రావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అందరి సహకారంతో గ్రంథాలయాలను అభివృద్ధి చేసి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికితన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, వేనెపల్లి శ్రీనివాసరావు,బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, గడ్డ నరసయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి బతికుండగానే.. రెవెన్యూ అధికారులు రెండోసారి పంచనామా !



- బతికున్న వ్యక్తిని చనిపోయాడని అతని భూమి అక్రమంగా బదలాయింపు
- కలెక్టర్‌కు ఫిర్యాదుతో కదులుతున్న అవినీతి అధికారుల డొంక

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓ వ్యక్తి తాను బ్రతికి ఉండగానే.. బ్రతికి ఉన్నాను అని తెలపడం కోసం మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరగగా శనివారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ మంత్రి ప్రగడ శశిధర్ ఆధ్వర్యంలో రెండోసారి పంచనామా నిర్వహించారు. గతంలో రెవెన్యూ అధికారులు ఫిబ్రవరి 27వ తేదీన ఒకసారి పంచనామా నిర్వహించారు విషయాన్ని పై అధికారులకు తెలియకుండా చేశారు అని బాధితులు ఆరోపిస్తున్నారు. మరలా రెండోసారి పంచనామా నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి అని ఈ విధంగా సమయపాలన చేసుకుంటూ పోతారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన చిన్న గురవయ్య విచారణ లేకుండానే రెవెన్యూ అధికారులు చిన్నగురవయ్య చనిపోయినట్లు నిర్ధారించి, అంతటితో ఆగకుండా ఆయన పేరు మీద ఉన్న సర్వేనెంబర్ 485/అ1/1/2/1 ఎకరం భూమిని వారసులకు కాకుండా గ్రామంలోని మరో వ్యక్తి పేరు మీద ఆయన బతికుండగానే ఫౌతి రిజిస్ట్రేషన్ చేశారు. ఇదంతా జరిగి మూడేళ్లకు పైగా అవుతున్నా జరిగిన తప్పును సరిదిద్దే అధికారులే కరవయ్యారు. బతికుండగానే తనను చంపేసిన అధికారులు హాయిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి తన మొర విన్నవించగా అధికారులను సమస్యపై ఆరా తీయాలి అని అని ఆదేశించారు. స్పందించిన అధికారులు శనివారం గురవయ్య పొలం వద్దకు వచ్చి పంచనామా నిర్వహించారు. వివరాలను పైఅధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ రిపోర్టునున్న కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కరణ చేయాలని బాధితులు కోరుతున్నారు.

వరిలో తెగులు సోకిన నమూనాల సేకరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని లింగాల గ్రామంలో వివిధ రైతుల వరి పంట క్షేత్రంలో, వరిలో గోధుమ రంగు ఆకుమచ్చ తెగులు, పాము పొడ తెగులు, మాని పండు తెగులు సోకిన నమూనాలు రైతుల పొలాల నుండి శనివారం ఐఆర్ఆర్ఐ సౌత్ ఆసియా హబ్ వారు సేకరించినట్లు గడ్డిపల్లి కెవికె మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తేలిపారు. ఉధృవిస్తున్న వ్యాధి ప్రాజెక్టులో భాగంగా రైతుల పొలాలలో వరిలో వ్యాధి సోకిన నమూనాలు సేకరణ ఐఆర్ఆర్ఐ-సౌత్ ఆసియా హబ్, ఇక్రిశాట్ క్యాంపస్, హైదరాబాద్‌తో సమన్వయంతో తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో వ్యాధికారక సూక్ష్మజీవులు కారకాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవడానికి నమూనాలు సేకరించినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యాధికారిక సూక్ష్మజీవులను గుర్తించడం ద్వారా వ్యాధినిరోధక శక్తి గల కొత్త వంగడాలను రూపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా మేరుగైన శిలీంద్ర నాశనులను కనుక్కోవడం ద్వారా సమగ్ర యజమాన్య పద్ధతులు పాటించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఎస్ కంప సాగర్ ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త డాక్టర్ వి శ్రీధర్, కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు ఏ కిరణ్, డి ఆదర్శ్, బాలరాజు, శుభం ప్రజాపతి, ఫాం అసిస్టెంట్ రాంరెడ్డి, రైతులు లావురి తవుర్య, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో బస్‌డిపో సాధన కమిటీ డిమాండ్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరిలో బస్‌డిపో ఏర్పాటు చేయాలని బస్‌డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ బస్ డిపో నిర్మాణం చేయాలని గత రెండు నెలల నుండి ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కు స్థానిక ఎమ్మెల్యేలకు కూడా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. తిరుమలగిరి లో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే బస్ డిపోకు కావలసినన్ని వనరులు, వసతులు తో పాటు ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి తిరుమలగిరికి బస్సు డిపో ఏర్పాటు చేయాలన్నారు. డిపో కు స్థలం కూడా మూడు ఎకరాల స్థలము లో బస్టాండ్ నిర్మాణం చేసి ఉన్నదని తిరుమలగిరి ప్రజలంతా మేమేకమ డిపో నిర్మించడానికి బస్టాండు ఉన్న స్థలంలో డిపోను ఏర్పాటు చేసి అంగడి స్థలములో బస్టాండు ఏర్పాటు చేసినట్లయితే ఇంకా అనుకూలమైన వాతావరణం ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు డిపో తిరుమలగిరిలో నిర్మాణం చేయకపోతే తేదీ నవంబర్ 1వ తేదీనుండి బస్సు డిపో నిర్మాణం అయ్యేంతవరకు బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల పరిసర ప్రాంత ప్రజలను సమీకరించి రిలే నిరాహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వారు డిపోకు సహకరించకుండా వ్యతిరేకంగా తిరిగినట్లు అయితే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు వారికి తగినగుణపాఠం చెప్పక తప్పదు అని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, ఎస్.కె పాషా, చిరుబోయిన హనుమంతు, వేల్పుల లింగయ్య, కొండ సోమయ్య, చిలకల రమేష్, నలుగురి రమేష్, కందుకూరి కొండయ్య, కొత్తగట్టు యాదయ్య జక్కుల రమేష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యాభివృద్ధే.. దేశాభివృద్ధి

- సూర్యాపేట డీఎస్పీ గొల్ల రవి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



విద్య, వైద్యాభివృద్ధే గ్రామ, దేశాభివృద్ధి అని సూర్యాపేట డీఎస్పి గొల్ల రవి అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఐతబోయిన సావిత్రమ్మ-లింగయ్యల జ్ఞాపకార్థం, గణేష్ యూత్ క్లబ్ వారిచే, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రదానమైనవని, వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు ముగింపు పలకాలని, రాజకీయాలు కేవలం ఎన్నికలకు మాత్రమే పరిమితం చేయాలని, మిగతా సమయంలో గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్, తెలంగాణ వెటర్నరీ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కలంచెర్ల సౌడయ్య యాదవ్, లయన్స్ కంటి ఆసుపత్రి కోశాధికారి శ్రీనివాసరెడ్డి, మండల వైద్యాధికారి స్రవంతి, యగ్గడి మురళి, తీగల ఉపేందర్ రావు, రామినేని అప్పయ్య యగ్గడి మధు, నకరేకంటి వెంకన్న, సతీష్, శేఖర్, రమేష్, వెంకన్న, పురుషోత్తం, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

పట్టణ పేదరిక నిర్మూలనకు ఇందిరా మహిళా శక్తి పథకం



నవతెలంగాణ-కోదాడటౌన్

పట్టణ పేదరిక నిర్మూలన కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక గ్రూపులను బలోపేతం చేసి స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్‌లో శ్రీరామ్ నగర్ ఎస్ఎల్ఎఫ్-1 సమాఖ్యలోని సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వగృహ హోం ఫుడ్స్ తయారీని వారు పరిశీలించి మాట్లాడారు. స్వయం ఉపాధి పొందే మహిళా సంఘాలకు శ్రీనిధి నుండి నాలుగు లక్షలు బ్యాంకు నుండి ఆరు లక్షలు రుణాలను సమకూర్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యక్తిగతంగా సంఘాల పరంగా ఉపాధి కల్పించేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ కాసం రేణుక, సి ఓ సాయి కృష్ణ సిఎల్ఆర్పిలు అమరబోయిన రాణి, కాంపాటి విజయ రాణి కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, ఆర్పి మమత మెప్మా సిబ్బంది శ్రీరామ్ నగర్ ఎస్ ఎల్ ఎఫ్ 1 మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా కమ్యూనిటీ భవనం

నవతెలంగాణ-కోదాడరూరల్



నడిగూడెం మండల పరిధిలోని కాగితా రామచంద్రపురం గ్రామంలో పదేండ్ల కిందట నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ పనులు అసంపూర్తిగా కావడంతో నాటి నుండి నేటి వరకు ఆ భవనం నిరుపయోగంగానే మిగిలింది. ఆ సమయంలో కేటాయించిననిధులు స్లాబ్ వరకే సరిపోగా అంతర్గత, విద్యుత్ వంటి పనులు అలాగే మిగిలిపోయాయి. దింతో ఆ భవనం ప్రజలకు ఉపయోగ పడకుండా ఉంది. మిగిలి పోయిన పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే గ్రామంలోని యువతకు లైబ్రరీ, కమ్యూనిటీ హాల్, నైపుణ్యాభివృద్ధిని పెంచుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ నాయకులు కలుగజేసుకొని కమ్యూనిటీ హాల్ భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించి ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తేవాలి: బాణాల తిరపయ్య (స్థానికుడు)

గ్రామంలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను పూర్తి చేయాలి. ఆ భవన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. అందుబాటులోకి వస్తే ముఖ్యంగా యువతకు, విద్యార్థులకు లైబ్రరీ గా ఉపయోగ పడుతుంది.

ఉపాధి హామీలో అవకతవకలు లేకుండా చూడాలి

నవతెలంగాణ-చిలుకూరు



ఉపాధి హామీ చట్టం పనులను సక్రమంగా నిర్వహిస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చేయాలని జిల్లా డీఆర్‌డిఏ పిడి శిరీష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయం ముందు నిర్వహించిన ఆడిట్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాలలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పనులను నిర్మిస్తూ నాణ్యమైనవిగా కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు కొన్ని మండలాలలో సెలవు దినమైన ఆదివారం కూడా పనిచేయడం సరికాదన్నారు మండలంలోని మాధవ గూడెం గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 81 మంది ఉపాధి కూలీలు కొండాపురం గ్రామంలో కలిసి ఉండడంతో కూలీలు తమ గ్రామంలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వెంటనే తమ స్వగ్రామంలోకి మార్చాలని పలు సూచనలు చేశారు కొన్ని గ్రామాలలో పనిచేయకుండానే వేతనాలు తీసుకున్నారని కొన్ని గ్రామాలలో పనులు నిర్వహించినప్పటికీ వేతనాలు పడలేదని ఈ సందర్భంగా పలువురు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో గిరిబాబు ఏ ఈ ఓ లింగారెడ్డి మేనేజర్ లచ్చిరాం నాయక్ డి ఈ శ్రీనివాస్ మండల ఏపీవో నిర్మల ఆయా గ్రామాల ఫీల్డ్ అధికారులు లాలు బ్రహ్మ శంకర్ శ్రీను ఆయా గ్రామాల మేట్లు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి సన్నిధిలో ప్రముఖులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహా స్వామిని శనివారం ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఇన్‌కమ్ టాక్స్ ఇన్వెస్టిగేషన్ డీజీ ఆనంద్ రాజేశ్వరి బైవారి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలుకుగా అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం దేవస్థానం ఈఓ భాస్కర్ రావు వారికి స్వామివారి ప్రసాదాలను, ఫొటోను అందజేశారు



బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-అడ్డగూడూరు

అడ్డగూడూరు మండలకేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను శనివారం కలెక్టర్ హనుమంతుకె.జెండగే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు నమోదును పరిశీలించారు. పాఠశాలకు రాని విద్యార్థినుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజన శాలలను పరిశీలించారు.విద్యార్థుల మెనూను అడిగి, విద్యార్థినుల యోగక్షేమాలను తెలుసుకున్నారు.పదవ తరగతి,ఇంటర్ విద్యార్థినులు చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని సూచించారు. నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిర్మాణపనులను పరిశీలించి ఎప్పటికల్లా పూర్తి అవుతాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విదిన చౌదరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ

ప్రభుత్వం అనుమతులు లేకుండా బహిరంగంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్న దళారులపై వెంటనే జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శనివారం వలిగొండలో నిర్వహించిన సీపీఐ(ఎం) సమావేశంలో వారు మాట్లాడారు.వలిగొండ మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం నుండి లైసెన్సులు లేకుండా రైతుల నుండి ధాన్యాన్ని తక్కువధరకు కొంటూ నిలువ దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులు విఫలమయ్యారన్నారు.వెంటనే జిల్లాస్థాయి సివిల్ సప్లయ్ అధికారులు,జాయింట్ కలెక్టర్ వీటిపై దృష్టిసారించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గార్దసు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్, మొరిపిరాల, సర్వపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వాన్నించే మద్దతు ధరను రైతులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం పకీరయ్య సీసీలు లోడి భాస్కర్, వెంకన్న,పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి,మండల నాయకులు జన్నాయికోడె నగేష్,యాస ఇంద్రారెడ్డి,సామ తిరుమలరెడ్డి, ఎల్లయ్య,గజరాజు కాశీనాథ్, తుమ్మల నర్సిరెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి,ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

ఈనెల 29న నలగొండలో జరిగే మాదిగల ధర్మ యుద్ధ సదస్సుకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి కోరారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను నిలబెట్టుకోలేదన్నారు.ఎస్సీ వర్గీకరణకు అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి, మాదిగల,ఎస్సీ ఉపకులాలకు ముఖ్యమంత్రి ద్రోహం చేశారన్నారు.కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలుచేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేవరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నల్లగొండలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ హాజరవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘాల మండలనాయకులు మందుల లింగస్వామి,గట్టు రాములు,నల్లబాలరాజు,మందులవిజయ్,కానుకంట్ల నవీన్,వేముల భిక్షపతి,కదిరేసాయి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్: ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న నల్లగొండ జిల్లాకేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ అన్నారు.జిల్లాకేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందేల శ్రీనివాస్‌మాదిగ నర్సింగరావు మాదిగ, సోమారపు శంకర్‌మాదిగ,జిల్లాకార్యదర్శి బండారిశివశంకర్ మాదిగ పాల్గొన్నారు.

విద్యార్థుల నుండి ఫీజుల వసూలు అవాస్తవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెషల్‌ఫీజుల పేరుతో విద్యార్థుల దగ్గర నుండి అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారనటం అవాస్తవమని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారం మండలకేంద్రంలో శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. సీసీఈ సూచనల మేరకే కళాశాలలో ఫీజులు వసూలుచేయడం జరుగుతోందని, కళాశాల ప్రతిష్ఠ దిగజార్చే విధంగా ఆరోపణలు చేస్తున్న వారు వాస్తవాలను గుర్తించాలన్నారు.డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థుల నుండి తీసుకోవాల్సిన అడ్మిషన్ ఫీజు ద్వితీయ సంవత్సరం విద్యార్థుల నుండి తీసుకున్నారనడం కరెక్ట్ కాదన్నారు.ఒక విద్యార్థిని నుండి రూ.8వేలు వసూలు చేశారన్నారు.విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నిస్తే సొంత డబ్బులు ఇచ్చారనడం కరెక్టుకాదన్నారు. ఆ విద్యార్థిని స్కాలర్‌షిప్‌కు అప్లై చేయకపోవడం వలన మొత్తం ఫీజు చెల్లించాల్సివచ్చిందన్నారు. ఆ పేద విద్యార్థిని ఉన్నత చదువుకు ఫీజు చెల్లించడానికి ఇబ్బంది ఉందని తెలిసి ప్రిన్సిపాల్‌గా ప్రోత్సహిస్తూ సొంత డబ్బులు ఇచ్చిన విషయాన్ని గురించి తప్పుడు ప్రచారం చేయటం వలన కళాశాల ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని ఆరోపణలు చేసిన వారు గుర్తించాలన్నారు.



ఆనందం,ఆపదలోనూ అండగా ఉంటాం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేటకు చెందిన జడల శేఖర్‌గౌడ్ ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి మనోధైర్యం అందిస్తూ స్నేహితులు కుటుంబాన్ని శనివారం పరామర్శించారు.జడల శేఖర్‌గౌడ్ స్నేహితులు కలిసి లక్ష రూపాయలను అతని కుమారుడు లోకేష్ గౌడ్ పేరున పోస్టాఫీసు ఖాతాలో డిపాజిట్ చేసి అట్టి పుస్తకాన్ని అతని భార్య గీతకు అందజేశారు. శేఖర్‌గౌడ్ కుమారుడు లోకేష్ చదువుల కోసం తమ వంతుగా ఎప్పటికప్పుడు సాయం చేస్తామని హామీ ఇచ్చారు.అజాతశత్రువు అయిన శేఖర్‌గౌడ్ మరణాన్ని తాము జీర్ణించుకోవడంలేదని,వీలైనప్పుడల్లా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆనందంలోనే కాకుండా ఆపదలో కూడా తాము వెన్నంటి ఉంటామన్నారు.

డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డీవైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో, నవంబర్ 10, 11వ తేదీలలో వలిగొండ పట్టణకేంద్రంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వడ్డేమాన్‌విప్లవ్, భువనగిరి గణేష్ కోరారు.మండలకేంద్రంలో శనివారం డీవైఎఫ్ఐ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మాధవి, నవీన్, కల్యాణ్,సిద్దు, గణేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన

- **రికవరీ అయిన 13 లక్షలా 43వేలా 390 రూపాయలు**
- **'నవతెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపిన కార్యదర్శులు**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజాపాలన నిధులు స్వాహా అని అక్టోబర్ 4వ తేదీన నవతెలంగాణ పత్రికలో మినీకతను ప్రచురితమైంది.ఈ మినీ కథనంపై యాదాద్రి భువనగిరి కలెక్టర్ విచారణ జరిపి, ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన డబ్బులను ఎంపీడీవో అకౌంట్‌లో పడేలా చర్యలు తీసుకున్నారు. వివరాలను పరిశీలిస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు, 17 మండలాలలో 421 గ్రామపంచాయతీలలో మొత్తం ప్రజాపాలనలో 2,68 ,678 దరఖాస్తులు వచ్చాయి.కాగా ఒక్కొక్క దరఖాస్తు ఐదు రూపాయల చొప్పున ప్రభుత్వం కేటాయించింది.కేటాయించిన డబ్బులను నల్గొండ సూర్యాపేట జిల్లాలో ఫిబ్రవరి నెలలోని ఎంపీడీఓ అకౌంట్‌లో జమ చేశారు.కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్టోబర్ వరకు రాలేదు.విషయం 'నవతెలంగాణ'కు తెలియడంతో ప్రజాపాలన నిధులు స్వాహా మినీ కథనం ప్రచురించగా, నవతెలంగాణ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శుల మంచి స్పందన లభించింది.నవతెలంగాణ ప్రతికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాపాలన దరఖాస్తుకు సంబంధించి రావాల్సిన డబ్బులను డీపీఓ సునంద అక్టోబర్ 21వ తేదీన ఎంపీడీవో అకౌంట్‌లో జమ చేయడంతో నవతెలంగాణ పత్రిక చేసిన కృషిని అధికారులు రాజకీయ నాయకులు కొనియాడారు.

ప్రజాపాలన నిధులు స్వాహా...?



స్పెషల్ టీంల డబ్బులెక్కడా?

డిసెంబర్ 28 వ తేదీ 2023 నుంచి జనవరి 6 , 2024 తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు స్పెషల్ టీంలను మండలానికి రెండు, మండలాలు అయితే మూడు చొప్పున కేటాయించారు.ఇలా జిల్లావ్యాప్తంగా 51 టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టీంకు రూ.20వేలను కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు.ఇలా చూసుకుంటే మొత్తం రూ.పది లక్షల పైచిలుకు డబ్బులు రావాల్సి ఉంది. కానీ ఇంతవరకు ఈ డబ్బులు టీం హెడ్లకు చెల్లించకపోవడంతో 10 లక్షల రూపాయలు ఏమయ్యాయని టీం నాయకులు ప్రశ్నిస్తున్నారు.పై అధికారుల వద్ద డబ్బులు ఉండడంతో వారిని అడగలేక ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఈ 10 లక్షల రూపాయలను వారికి అందేలా చూడాలని కోరుతున్నారు.ఈ విషయంపై డీపీఓ సునందను వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

సీపీఐ(ఎం) భువనగిరి మండల కార్యదర్శిగా పల్లెర్ల అంజయ్య

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సీపీఐ(ఎం) భువనగిరి మండల కార్యదర్శిగా పల్లెర్ల అంజయ్యను శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల 8వ మహాసభలో ఎన్నికయ్యారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలిపారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య శనివారం మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించిన మండల మహాసభలో మూడేండ్ల నుండి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భువనగిరి మండలవ్యాప్తంగా నిర్వహించిన ప్రజాఉద్యమాల గురించి చర్చించుకొని మండలవ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ప్రజాఉద్యమాలను కొనసాగిస్తామని తెలియజేశారు.మహాసభలో బస్వాపురం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం గ్రామ ప్రజలందరికీ నష్టపరిహారము వెంటనే చెల్లించి ఇండ్ల నిర్మాణానికి డబ్బులు వెంటనే ఇవ్వాలని, రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న రైతులందరికీ నష్టపరిహారము చెల్లించాలని, ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా వారికి కూడా నష్టపరిహారము ఇవ్వాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలతో పాటు ఇంటి స్థలం లేని పేదలందరికీ 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు.మండలంలోని గ్రామాల మధ్యన ఉన్న లింకు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.వడపర్తి కత్వలోకి కాళేశ్వరం నీళ్లు తెచ్చి భువనగిరి చెరువు నింపి ఆ చెరువు ద్వారా అనాజిపురం చెరువుతో పాటు అన్ని గ్రామాలకు సాగునీరందించాలని కోరారు.మూసీనీటికి బదులు గోదావరిజిల్లాలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వము ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో ఉన్న భూ పంపిన నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ మిగులుభూములను భూమిలేని పేదలకు పంచాలని మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు.అనంతరం 14 మందితో మండల కమిటీని ఆరుగురితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారని మండలకార్యదర్శి వర్గ సభ్యులుగా పల్లెర్ల అంజయ్య, దయ్యాలనర్సింహ, ఏదునూరిమల్లేశం, అన్నంపట్లకృష్ణ, కొండాఅశోక్, కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులుగా సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటెఎల్లయ్య, అబ్దుల్లాపురంవెంకటేష్, కొండాపురం యాదగిరి, మధ్యపురంబాలనర్సింహ, కళ్లెం లక్ష్మీనర్సయ్య, బొల్లెపల్లి లీలా ఎన్నికయ్యారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోరాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో శనివారం కేబీఆర్ గార్డెన్స్‌లో సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ సూద గాని సత్య రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో ప్రజలతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందన్నారు.హామీలను నిధులు లేకనే అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమన్నారు.హామీలు అమలు చేయకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయి చేరకముందే ప్రభుత్వం మేల్కొని హామీలు అమలుకు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం వల్ల, సామాన్య మధ్య దిగువ తరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కార్పొరేట్లకు కొమ్ముగాస్తూ పేద,మధ్యతరగతి ఆదాయాలను కొల్లగొట్టి దోచిపెడుతున్నారని ఆరోపించారు. తాము చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పకుండా ఎంతకాలం మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడతారని ప్రశ్నించారు.జమిలి ఎన్నికల పేరుతో రాజ్యాంగస్ఫూర్తిని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తూ బీజేపీ అధ్యక్ష తరహా పాలనకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓట్లు, సీట్లు తగ్గిన బీజేపీ గుణపాఠం నేర్చుకోలేదన్నారు.అంతకు ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, మంగ నర్సింహులు,మండలకార్యదర్శి దూపటి వెంకటేశ్,పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, నల్లమాస తులసయ్య, జూకంటిపాల్, నూతి సక్కుబాయి, బోప్పిడి మనెమ్మ ,పిక్క గణేష్, దాసి శంకర్, మిట్ట శంకరయ్య సంగీరాజు, అందే ఆంజయ్య చౌడబోయిన యాదగిరి, మధ్యబోయిన ఉప్పలయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, చిక్కిల్ల ఉపేంద్ర, మిట్ట పార్వతమ్మ, మడిపల్లి ఉప్పలయ్య, బోడ హనుమంతు, భీమగాని గిరిజ, పోషమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి యాదాద్రి జిల్లాకేంద్రంతో పాటు చుట్టూ ఉన్న మండలాలలో బీసీ సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థిసంఘం నాయకులు వేములఅనిల్,బాలాజీనాయక్, గుండెబోయిన శంకర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డీడీ యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బస్సుసౌకర్యం లేక ఆర్థికంగా లేక విద్యకు దూరమవుతున్నందున నూతన సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈబీసీ మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు హాస్టల్‌లో ఉండి చదువుకుంటారని తెలిపారు.జిల్లాలో ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ ఫార్మసీ పాలిటెక్నిక్ మెడిసిన్ తదితర కోర్సులు చదివే విద్యార్థులు పెరగడంతో ఇప్పుడున్న హాస్టళ్లు సరిపోనందున మరికొన్ని నూతన హాస్టల్స్‌ను మంజూరు చేయాలని కోరారు.స్కూల్‌లో చదువుకునే విద్యార్థులకు చిన్న పిల్లల హాస్టళ్లు ఏర్పాటు చేయాలని కోరారు.రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, మోత్కూర్, వలిగొండ, బొమ్మలరామారం మండలకేంద్రాలలో అవసరం దృష్ట్యా హాస్టళ్లను పెంచాలని కోరారు.అధికారులు సానుకూలంగా స్పందించారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల కోసం మరికొన్ని హాస్టళ్లను ఓపెన్ చేయిస్తామన్నారన్నారు.ఈ సమావేశంలో వేముల అనిల్,భూక్యాసంతోష్‌నాయక్, గుండెబోయిన శంకర్ పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు**

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు విమర్శించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో పట్టణ కేంద్రంలోని గాంధీ పార్కు నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందన్నారు. పత్రిక ప్రకటనకే పరిమితమవుతున్న ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, కళాశాలలు బంద్ చేసే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల గోడును వినేది ఎవరని ప్రశ్నించారు.సమస్యలు పరిష్కరించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జగన్‌నాయక్, పట్టణ అధ్యక్షులు దాసరి ప్రకాశ్, రుద్రగోని మధు, రామ్, నందు, విక్రమ్, అఖిల, అక్షయ, నందీశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.



గాదరికిశోర్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే మందుల సామేలుకు లేదు

నవతెలంగాణ-మోత్కూర్

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే మందుల సామేలుకు లేదని మోత్కూర్ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కొనతం యాకూబ్‌రెడ్డి అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంకోసం ఎన్నో కేసులు,లాఠీచార్జీలు, నిర్బంధ జైలుజీవితం.ఇలా ఎన్నో త్యాగలుచేసి ఉస్మానియా విద్యార్థిలోకాన్ని ఒకటి చేసి ఉద్యమంచేసిన కిషోరన్నపై నోరుజారితే సూర్యునిపై ఉమ్మివేసినట్టేనన్నారు.మరి సామేలన్న చేసినఉద్యమం ఏమిటో ఆయనకే తెలుసున్నారు.గతప్రభుత్వ హయాంలో కిషోరన్న తెచ్చిననిధులతో అతను పెట్టి శంకుస్థాపన పనులకు ఫోజులు కొడుతున్నాడన్నారు.తుంగతుర్తిని అన్నిరకాలుగా అభివృద్ధి చేసి పార్టీలకతీతంగా అందర్ని కలుపుకపోయిన చరిత్ర కిశోరన్నదని,అలాంటి నాయకుని పట్ల ఎవరు తప్పుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాల్లో వరికి సరైన మద్దతు ధర

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రైతులకు సరైన మద్దతు ధర రావాలంటే వడ్లను వ్యవసాయ సహకార సంఘం కొనుగోలుకేంద్రాల్లో అమ్ముకోవాలని చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు.శనివారం అంకిరెడ్డి గూడెం పంతంగి గుండ్లబావి గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో వడ్ల కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెన్నగొని అంజయ్యగౌడ్, వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి వై.రమేష్ సంఘం డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తుర్కపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. మండలంలోని వెంకటాపురం, ఇబ్రహీంపురం, దత్తాయిపల్లి, మాదాపూర్, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యంకేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దిగులు చెందుతుందని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని దళారులను మోసపోవద్దన్నారు.అనంతరం రుసాపూర్ పరిధిలోని పెద్ద తండా రాయిని చెరువు అలుగు పోస్తున్న సందర్భంగా గంగమ్మతల్లికి పూజలు నిర్వహించారు.కొండపోచమ్మలో రిజర్వాయర్ ద్వారా ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని మండలాల చెరువులను నింపుతున్న ఆలేరు ప్రభుత్వ విప్ ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పట్టునాయక్ పాల్గొన్నారు.


తుర్కపల్లిలో...



బెల్ట్‌షాపులకు మద్యం ఇవ్వొద్దు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని పిల్లిగుండ్లతండా గిరిజన యువకులు బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వొద్దని మర్యాల గ్రామంలో ఉన్న వైన్స్ యజమానికి వినతిపత్రాన్ని శనివారం అందజేస్తారు.అనంతరం ఎస్సై శ్రీశైలంను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని అన్ని గ్రామాలలో సంపూర్ణంగా బెల్ట్ షాపులకు బంద్ చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ శ్రీనివాస్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ బాలోసింగ్‌నాయక్, నరేందర్, లక్ష్మణ్, బాలోసింగ్, వెంకటేష్, తిరుపతి, నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల డీఏలను చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి జి మధుసూదన్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం పాఠశాల ఆవరణలో ఓటు నమోదు విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాస్, ఎం.జోసెఫ్, ఎస్.దశమంతరెడ్డి, మల్లేష్, కాంతారావు, భాస్కర్, పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుండి కింద పడి గీతకార్మికుడు మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామానికి చెందిన రమణగోని లింగయ్య (62) గీత కార్మికుడు శనివారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందారు.లింగయ్య మృతదేహాన్ని చౌటుప్పల్ ఆస్పత్రిలో సందర్శించి నివాళులర్పించారు. మృతి చెందిన గీత కార్మికునికి తక్షణమే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రాగీరి కృష్ణయ్య ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, మండల అధ్యక్షులు మారగోని అశోక్‌గౌడ్ లింగయ్య మృతదేహానికి నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎండనక, వాననక శ్రమ కోర్చి, ఆరుగాలం కష్టం చేసి రైతులు పండించిన పంటలకు, రాష్ట్ర ప్రభుత్వం గిటుబాటు ధర కల్పించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె అనంతరెడ్డి అన్నారు. అఖిల భారత రైతు కూలి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం జె మల్లేశ్, వి బాలమల్లేష్ ,కే చంద్రయ్యల అధ్యక్షతన మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు గిట్టుబాటు ధర రాక,ఉత్పాదక ఖర్చులు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు గురవుతున్నారని, ఈ పరిస్థితులు పాలకులు అవలంబిస్తున్న విధానాల ఫలితంగానే వస్తుందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.జనరల్ బాడీ సమావేశంలో డబ్ల్యూటీవో నుండి భారత్ వైదొలగాలని, రైతులకు సంబంధించిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఏ షరతులు లేకుండా అమలు చేయాలని తీర్మానాలు జిల్లా కార్యదర్శి పి రవి ప్రవేశపెట్టగా జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.



ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా జె .మల్లేష్, కార్యదర్శిగా వి.బాలమల్లేష్, కోశాధికారిగా కే.చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బి.అబ్బయ్య, కే.రాజయ్య,రవి తదితరులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో పి .సరిత, పి. నాగరాజు, ఎ.కర్నాకర్, బి.శ్రవణ్, టి.శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పదివేలసభ్యత్వ లక్ష్యాన్ని త్వరలో చేరుకొని నియోజకవర్గంలో ఇతర మండలాలలో ప్రత్యేకంగా నిలవాలని ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం అన్నారు. శనివారం పలు గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని రాజపేట మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆ పార్టీ మండలఅధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజపేట ఇన్‌చార్జి దాచేపల్లి శ్రీనివాసులు, రేణిగుంట తాజా మాజీ ఉపసర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుకేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి



- జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కట్టంగూర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు సిబ్బందికి సూచించారు.శనివారం మండలంలోని ఐటిపాముల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు.వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కస్పరాజు సైదులు, డీటీసీఎస్ జ్యోతి, సీసీ కారింగుశంకర్, కొనుగోలు కమిటీ సభ్యులు జక్కలిభవాని, లక్ష్మీ, రెహానాభేగం పాల్గొన్నారు.

పీఏసీఎస్ సెంటర్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణంలోని పిఎసిఎస్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డిసిఎస్ఓ వి వెంకటేశ్వర్లు, డి ఎం హరీష్ లు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 325 సెంటర్లకు గాను 325 సెంటర్లను వరి ధాన్యం కొనుగోలు కొరకు ఓపెన్ చేయడం జరిగిందని, సన్న వరి ధాన్యం కొనుగోలు కొరకు ప్రత్యేకంగా 80 సెంటర్లు ఓపెన్ చేసినట్లు తెలియజేశారు. ఇప్పటివరకు 2400 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.అన్ని సెంటర్లలో వరిధాన్యం కొనుగోలు మొదలుపెట్టాలని ఎఫ్ఎక్యూ ప్యాడి నామ్స్ ప్రకారం ఉన్నటువంటి వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేయని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రం ఇన్‌చార్జిలను ఆదేశించారు.



ప్రజల అభిప్రాయాల మేరకే ప్రభుత్వం పని చేస్తుంది

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల అభిప్రాయాల మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంలప్రాజెక్టులోకి శనివారం ఆయన నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిలో పూలు వదలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టులోకి నీటిని నింపడం ద్వారా పరిసర ప్రాంత చెరువులకు కుంటలకు బావులకు జలకల వస్తుందని తెలిపారు.రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఫొటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి నిరంతర కృషివల్లే బ్రాహ్మణ వెల్యంల ప్రాజెక్టు పూర్తి అయ్యిందన్నారు.త్వరలో ముఖ్యమంత్రిచే ప్రారంభిస్తామని ప్రకటించారు.ప్రాజెక్టు పూర్తికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఉత్తంకుమార్‌రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.జిల్లా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు మైండ్ దొబ్బిందని పేర్కొన్నారు.ఓడిపోయామనే అక్కసుతోటే కోమటిరెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు తిరగనివ్వరు అని ఎమ్మెల్యే హెచ్చరించారు. రాజకీయ విలువలను దిగజార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు కట్టబెట్టింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు కేటాయించినందుకు ఆనాడు ఉన్న ఎమ్మెల్యేకు మంత్రికి ఎన్ని డబ్బుల సంచులు ముట్టాయో చెప్పాలన్నారు.ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన పరిసర ప్రాంత రైతులను పట్టుకొని ఫెయిడ్ ఆర్టిస్టులని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎగతాళి చేయడం అవివేకానికి నిదర్శనమన్నారు.అఖిలపక్ష కమిటీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నప్పటికీ కావాలనే అందులో నుండి చిరుమర్తి లింగయ్య బయటకు వచ్చారని చెప్పారు.చిట్యాల మండలంలో రాంకీ సంస్థల భూములలో రావాల్సిన డ్రై పోర్ట్ అక్కడ రియల్ ఎస్టేట్ స్థలాలుగా ఎందుకు మిగిలాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య కాంగ్రెస్ నాయకులు సత్తయ్య, జేరిపోల భరత్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేత

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు, ఎంపీఓ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పల్లెవెలుగు బస్సులను పునరుద్ధరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

గతంలో నడిచిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులను తిరిగి పునరుద్ధరించి యథావిధిగా గ్రామీణ ప్రాంతాలకు నడిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం కోరారు.శనివారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ గతంలో మునుగోడు, పలివెల, దిల్ సుఖ్ నగర్, గుజ్జ గ్రామపంచాయతీ వరకు పోయే బస్సును రద్దు చేశారని తెలిపారు. నల్గొండ పులిపలుపుల వయా మునుగోడు ఊకోండి వరకు, మునుగోడు చొల్లెడు గట్టుపల్ వరకు వెళ్లే బస్సు, మునుగోడు మాల్ శివన్నగూడెం మీదుగా వెళ్లే మరొక బస్సు, మునుగోడు కల్వకుంట్ల వరకు మరొక బస్సు, నార్కట్పల్లి డిపో బస్సు వయా చౌటుప్పల్ వరకు రాత్రి గుజ్జ లో బస చేసే బస్సు సుమారు ఆరుబస్సులను ఈ మధ్యకాలంలో నిలిపి వేశారన్నారు.దీంతో ప్రజలు, చేనేత చేతివృత్తుల వారు, చిరు వ్యాపారులు, హైదరాబాదుకు పోయి జీవనోపాధి పొందే నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుల కోసం జిల్లాకేంద్రానికి వచ్చే విద్యార్థులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీ అధికారులు తక్షణమే ఆగిపోయిన పల్లెవెలుగు బస్సులను పునరుద్ధరించి చిరు వ్యాపారులను, విద్యార్థులను, చేతివృత్తుల వారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాదవరెడ్డి, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేశ్, మండలనాయకులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, కర్నాటి సుధాకర్, పగిళ్ల మధు, కొత్తపల్లి నరసింహ, కర్నాటి వెంకటేశ్వర్లు, చాడ నర్సింహ, పెద్దగోని నర్సింహ, వంటెపాక అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులతో కలిసి యాదాద్రి భువనగిరి కలెక్టర్ , అదనపు కలెక్టర్‌ను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామన్నపేట, సిరిపురం కొమ్మాయిగూడెం గ్రామాల మధ్యన ఏర్పాటుకు తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కొరకు ఈ నెల 23న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను రామన్నపేట ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించారన్నారు. సమావేశంలో అక్కడ జాయింట్ కలెక్టర్ , పొల్యూషన్ బోర్డు వాళ్ళు తీసుకున్న ప్రజల అభిప్రాయాలకు సంబంధించిన ప్రతులను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ప్రజలకు హాని కలిగించే సిమెంట్ పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు.అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల రైతులతో పాటు గొర్ల కాపరులు,చేనేత కార్మికులు,గీత కార్మికులు మత్స్య కారులు, వివిధ వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.వినతిపత్రం అందజేసినవారిలో మేక అశోక్‌రెడ్డి,జినుకల ప్రభాకర్, కన్వీనర్ జిల్లాల పెంటయ్య, కో -కన్వీనర్ మహ్మద్ రేహాన్,పల్లపు దుర్గయ్య, ఉట్కూరి నర్సింహ, ఫజల్ బిగ్,పూస బాలకిషన్,జమీరోద్దీన్, ఎండి అక్రం, కందుల హనుమంత్, పిట్టల రాంరెడ్డి, సుక్క శ్రవణ్‌కుమార్,బోయిని ఆనంద్,గురుకు శివ ,జువ్వాజి శ్రీకాంత్, రవీందర్ ఉన్నారు.

పరిశోధనలే - సంక్లిష్టతలకు పరిష్కార మార్గాలు

- ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పరిశోధనలే - సంక్లిష్టతలకు పరిష్కార మార్గాలు అని. ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం , తెలంగాణ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ టీజీ కాస్ట్, సీఎస్ఐఆర్- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కిల్ నాలెడ్జ్ యూనిట్ ఐఐసీటీ వారి సహకారంతో 'అడ్వాన్సెస్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే అంశం పై శనివారం ఒక్కరోజు సెమినార్ నిర్వహించారు.నేషనల్ సైన్స్ డే ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప కులపతి శాస్త్రవేత్తలు రాజేందర్‌రెడ్డి, అనిల్‌తో కలిసి ఆయన మాట్లాడారు.విద్యార్థుల యొక్క భవిష్యత్ పట్ల స్పష్టమైన అవగాహన, కార్యాచరణ పై ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు పరిశోధనలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా పరిశీలన, విశ్లేషణ సామర్థ్యాలు పెరుగుతాయన్నారు.విద్యార్థులు మోర్ లోకల్-మోర్ గ్లోబల్ స్ఫూర్తిగా సూక్ష్మ పరిశీలన, విశ్వజనీయమైన పరిశోధనల ద్వారా శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం ఐఐ సిటీ స్కిల్ నాలెడ్జ్ యూనిట్ హైదరాబాద్ - శాస్త్రవేత్త డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి ఐఐసిటీలో జరుగుతున్న పరిశోధనలు, అందుకు ఉపయోగించే పరికరాల విశిష్టతలు విద్యార్థులకు వివరించారు. అనిల్‌కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, పరిశోధనల ఎంపికలు , మెలకువలు, ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలో వెలువడే మూలకాల విశ్లేషణ విధానాన్ని వివరించారు. ఎన్నో అద్భుతమైన పరిశోధనలకు కేంద్రంగా ఐఐసిటి దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలను పరిశోధనలను అందించిందన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా వై ప్రశాంతి, సైన్స్ డీన్ ప్రొఫెసర్ వసంత , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రేమ్ సాగర్, డాక్టర్ రూప, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ కళ్యాణి డాక్టర్ జ్యోతి, డా. శ్రీధర్‌రావు, శంకరాచార్య, అమరేందర్,డాక్టర్ మాధురి,డా .తిరుమల, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ క్లినిక్ ప్రోగ్రాం

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శనివారం యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆదేశాల మేరకు స్వచ్ క్లీనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు.దీనిలో భాగంగా యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ యూనివర్సిటీ మెయిన్‌గేటు ప్రధాన ద్వారం నుంచి లోపలికి వెళ్లే దారి కి ఇరువైపులా స్వచ్ఛభారత్ నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నీలకంఠ శేఖర్, డాక్టర్ ఒగ్గు సైదులు, డాక్టర్ స్వప్న రెడ్డి, ఎన్ఎస్-ఎస్ కార్యా లయం జూనియర్ అసిస్టెంట్ హరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలీస్ బైక్‌ర్యాలీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాలో భాగంగా నల్లగొండ జిల్లా పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన బైక్ ర్యాలీనీ పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు బైక్ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ప్రారంభమై క్లాక్ టవర్, గుండెగోని మైసయ్యగౌడ్ విగ్రహం,ప్రకాశం బజార్, వయా డీఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది పట్టణ యువకులతో ఉత్సాహంగా బైక్ ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామన్నారు.వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఎందరో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో విధి నిర్వహణ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలన్నారు.జిల్లా పోలీస్ ప్రజా సంక్షేమం కొరకు శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తుందన్నారు.ర్యాలీ సందర్భంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ కొరకు హెల్మెంట్ తప్పక ధరించాలన్నారు.వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు రాఘవరావు, రాజశేఖర్‌రెడ్డి, డానియల్, సైదులు, నాగరాజు, కొండల్‌రెడ్డి, ఆర్ఐ లు సంతోష్, శ్రీను, సూరప్పనాయుడు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





సీసీఐ కొనుగోలుకేంద్రాన్ని వెంటనే ప్రారంభించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర లభించాలంటే వెంటనే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని కడపర్తి గ్రామంలో ఆకుల భాస్కర్ అధ్యక్షతన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీఐకేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్వింటాల్ పత్తికి రూ.5వేల నుండి రూ.6 వేలకు కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతు న్నారన్నారు.అకాల వర్షాలతో పత్తి దిగుబడి సరిగ్గా రాలేదన్నారు. ప్రభుత్వం క్వింటాల్ పత్తికి రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మొదటి నుండి కమ్యూనిస్టు పార్టీకి కడపర్తి గ్రామం పురిటిగడ్డన్నారు.ఎల్లాంల రాజయ్య, ఆకుల లింగయ్య,ఎల్లాంలసత్తయ్య, ఆకుల సోమన్న అనేకమంది ఉద్యమ నేతలు ముందుండి పోరాటాలు చేశారన్నారు.వారిని నేటి యువత వారి స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు.ఈ మహాసభలో శాఖ నూతన కార్యదర్శిగా గజ్జి రామచంద్రయ్య (చందు), సహాయ కార్యదర్శిగా భూపతి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల లింగయ్య, భూపతి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి బొడ్డుపల్లి శేఖర్, బెల్లి వెంకన్న పాల్గొన్నారు.

తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న

నవతెలంగాణ-క్లాక్‌టవర్

గీతకార్మికులకు జీవనాధారమైన తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలో పానగల్లు కాటమయ్య గుడి సర్వే నెంబర్ 17,18,19లో సుమారు 120 తాటి చెట్లు 60 ఈత చెట్లను అక్టోబర్25వ తేదీన భూయజమాని అయిన కొండ లక్ష్మయ్య చెట్లను నరికి వేశాడన్నారు. సమాచారం తెలిసిన వెంటనే పానగల్లు కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ ఆధ్వర్యంలో పరిశీలన చేసి టూ టౌన్ సీఐ నాగరాజుకు సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పానగల్ గీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు జెర్రిపోతుల యాదయ్య, ప్రధాన కార్యదర్శి జానయ్య ఉపాధ్యక్షులు సత్తయ్య, జానయ్య జానకిరాములు, సైదులు, నాగయ్య, మీనయ్య వెంకన్న, రాజు, సైదులు, శ్రీను, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



'వాత్సల్య'లో వ్యాసరచన పోటీలు

- హాజరైన భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వారు నిర్వహించిన ఆన్లైన్ వ్యాసరచన పోటీలలో వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నందు పాలిటెక్నిక్ విద్యార్థులకు 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం'అని శీర్షిక మీద వ్యాసరచన పోటీలు వాత్సల్య కళాశాల యాజమాన్యం నిర్వహించినారు.శనివారం భువనగిరి మండలంలోని అనంతారం శివారులో గల వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం తోపాటు వాత్సల్య ఫార్మసీ కళాశాలల విద్యార్థులకు"తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" అనే శీర్షిక పైన వ్యాసరచన పోటీలు వాత్సల్య కళాశాల యాజమాన్యం నిర్వహించగా, భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు.విద్యార్థులకు ప్రేరణ కలిగించి వ్యాసర పోటీలను పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా వాత్సల్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మెన్ దరిపల్లి నవీన్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలకు మా కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగున్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి వ్యాసరచన పోటీలు బాగా ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకట్‌రెడ్డి, వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఇన్‌చార్జి రామకృష్ణ అకాడమిక్ ఇన్‌చార్జి సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మూసీ పునర్జీవ పథకానికి మద్దతుగా కుంభం ప్రజాచైతన్య ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన "మూసి పునరుజ్జీవ పథకానికి" మద్దతుగా.. భువనగిరి ఎమ్మెల్యే 'కుంభం అనిల్ కుమార్ రెడ్డి' ఆధ్వర్యంలో ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించారు. శనివారం పిలాయిపల్లి క్రాస్ రోడ్ నుంచి మూసి బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ చేపట్టారు. మూసి కాలుష్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా తీవ్రంగా నష్టపోతుందని, మూసి పునర్జీవ పథకంతో ఈ ప్రాంతాన్ని కాలుష్యం నుంచి విముక్తి చేయాలని అంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. మూసి పథకంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, మూసి ప్రాంత బాధితులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే కుంభం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేషం,మేడ్చల్ ఇన్ చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు.



దొంగ బాబా అరెస్టు



నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని షేర్ బావి వద్ద నివాసం ఉంటున్న ఒక కుటుంబ సభ్యుల వద్దకు ఫకీర్ వేషధారణతో వచ్చి మాయమాటలతో నమ్మించి కుటుంబ సభ్యుల నుంచి రూ.38,500 రూపాయలను తీసుకువెళ్లిన దొంగబాబాను శనివారం నల్లగొండ పరిసర ప్రాంతాల్లో పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టుకు సంబంధించిన వివరాలను ఎస్‌హెచ్‌ఓ సోలోమన్‌రాజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. మండలంలోని సింగారం గ్రామంలోని షేర్ బావి వద్ద నివాసం ఉంటున్న వాకిట మల్లారెడ్డి ఇంటి ఆవరణలోకి నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన షేక్ సత్తార్‌మియా బాబా వేషధారణతో వచ్చి మీ ఇంట్లో దయ్యాలు భూతాలు ఉన్నాయని, నీకు, నీభార్య, కుమారునికి పెద్ద ప్రమాదం జరుగుతుందని చెప్పి, మంత్ర శక్తితో దుష్టశక్తులను తొలగించి, ప్రమాదాలు జరగకుండా తాయితలు కడతానని నాకు రూ.3000 ఇవ్వాలని అడగగా నిరాకరించారు.తమను వదిలిపెట్టక భయభ్రాంతుల మాటలతో నమ్మించి రూ.3 వేలకు ఒప్పుకోగా పూజలు నిర్వహించి, తాయితలు కట్టి రూ.30 వేలివ్వాలని అడిగాడు. తమ వద్ద అంత డబ్బు లేదంటుండగా అతని వద్ద ఉన్న బూడిదను తమపైకి చూపుతూ మొహంపై చల్లడంతో ఇంట్లో ఉన్న రూ.38,500 తీసుకువచ్చి బాబాకు ఇచ్చారు.కొన్ని క్షణాల వరకు తమకు ఏమి జరిగిందో తెలియక అయోమయస్థితిలో కుటుంబసభ్యులు పడిపోయారు.అయోమయ స్థితి నుంచి తేలుకొని చూసేసరికి బాబా లేడని శుక్రవారం ఫోను ద్వారా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు మల్లారెడ్డి ఫిర్యాదు చేయగా వెంటనే బాబాను పట్టుకునేందుకు మండలం చుట్టుపక్కన పోలీస్ స్టేషన్లకు సమాచారం అందజేసి, స్థానిక పోలీసులను నాలుగు టీములుగా టీములుగా వెళ్లిగాలించారు.ఈ క్రమంలో మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో ఇటీవల ఒక వ్యక్తి ఆ కుటుంబానికి కూడా బాబా మాయమాటలు చెప్పి మావద్ద ఫోన్ పే ద్వారా రూ.6000 ,రూ.4వేల నగదును ఇచ్చామని ఒక వ్యక్తి సమాచారం ఇవ్వడంతో ఫోన్ నెంబర్‌ను లోకేషన్ ఆధారంగా నలగొండ పరిసర ప్రాంతాల్లో దొంగబాబాను పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని పోలీసులు విచారించగా నేరం అంగీకరించాడు.ఆయన వెంట ఎస్ఐ కృష్ణయ్య, ఏఎస్ఐ సైదులు, పోలీసు అధికారులు రామచంద్రు, ఆంజనేయులు, పద్మ తదితరులు ఉన్నారు.

దూడల వెంకన్న 35వ వర్థంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భూమి, భుక్తి, దోపిడీ నుండి విముక్తి కోసం ప్రతిఘటన పంథాలో పోరాడుతూ అశువులు బాసిన దూడల వెంకన్న 35వ వర్ధంతి, అమరులు దూడల వెంకన్న, అయిల వీరస్వామి, గిరి దేవందర్, ఉప్పు నర్సింహలకు మండలంలోని శరాజి పేట గ్రామంలో చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు.పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి యాకయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీల డివిజన్ కార్యదర్శులు ఇ.సహదేవ్, బి.కుమార్, రాజయ్య, ఆర్.సీత, కొమురయ్య, వీరమల్లు, అంజయ్య, సిద్దులు, స్వామి, నర్సింహారెడ్డి, ఆర్.ఉదయ్, వెంకటేష్, శ్రీను, బుర్ర మల్లయ్య, రమేష్,మధుసూదన్, రాజిరెడ్డి,అంజయ్య, రాంచందర్ పాల్గొన్నారు.



పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలో 21 వ అఖిల భారత పశుగణను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కె. హన్మంత్ జెండగే అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి వి.కృష్ణ, మండలాల పశు వైద్యాధికారులు డాం శ్రీకాంత్, డా బి " శివరామకృష్ణ, సంతోష్, డాక్టర్ అనిల్ కుమార్‌లతో కలిసి పశుగణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుగణన సర్వే నాలుగు నెలల పాటు ఉంటుందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి, 25 వరకూ కొనసాగుతుందన్నారు. శిక్షణ పొందిన 130 మంది ఎన్యూ మరేటర్లు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు,(17) మండలాలలోని (421) గ్రామ పంచాయతీలు, వాటి శివారు గ్రామాలన్నింటిలోనూ ఇంటింటికి తిరిగి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఎందులు కుక్కలు, బాతులు, కోళ్ళు, గాడిదలు, గుర్రాలు మొదలైన వాటి సంఖ్య వివరాలు సేకరించి మొబైల్ యాప్ ద్వారా అనేక్‌లో పొందు పరుస్తామన్నారు. పశుపోషకులు తమ వద్దకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సహకరించి పశువుల వివరాలను తెలపాలని కోరారు.

'ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి'

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని తూర్పాల పట్టి, ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు కొనుగోలు అయినా వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులను నష్టపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు వారి వెంట ఎంపీడీవో సునీత వ్యవసాయ శాఖ మండల అధికారి మురళి కొనుగోలు నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

కేసీఆర్, గాదరి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

మళ్లీ సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌లే రావాలని కోరుతూ శనివారం మండలంలో మామిడాల గ్రామ రైతులు మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనారని, రైతు బంధు పథకం ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తామని, ఆసరా పించన్లు నెలకు 4000 ఇచ్చి ఆదుకుంటామని, కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం కింద లక్ష తో పాటు తులం బంగారం పెళ్లి కానుకగా అందిస్తారని ఆశతో, రైతాంగానికి ఉచితముగా సాగుకు 24 గంటల కరెంటు, సబ్సిడీపై విత్తనాలు ఎరువులు, యంత్ర పరికరాలుతో పాటు మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చి భరోసా కల్పిస్తామన్నారు. సబ్సిడీపై గ్యాస్ తదితర హామీలు ఇచ్చి అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమైనారని, అందుకే మళ్ళీ మాజీ సీఎం కేసీఆర్ కావాలి తుంగతుర్తి నియోజకవర్గానికి 6000 కోట్లతో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ రావాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | అక్టోబర్ 27 , 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో రైతు మృతి



నవ తెలంగాణ-చివ్వెంల

విద్యుత్ షాక్ కు గురై యువరైతు మృతి చెందిన సంఘటన చివ్వెంల మండల పరిధిలోని మున్య నాయక్ తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్యా నాయక్ తండాకు చెందిన బానోతు సైదా (29) శనివారం మధ్యాహ్నం పొలానికి నీళ్ల పెట్టడం కోసం వెళ్లి, మోటర్ స్విచ్ ఆన్ చేస్తుండగా ఒకసారిగా విద్యుత్ షాక్ గురై కింద పడ్డాడు. స్థానిక రైతులు గమనించి, అతన్ని హుటాహుటిన ఆటోలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు మార్గమధ్యలో మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భార్య బానోతు లక్ష్మీపార్వతి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేశారు.

సాగర్‌ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు శనివారం నాగార్జునసాగర్‌ను సందర్శించారు. వారం రోజులుగా నల్గొండ జిల్లాలోని పలు ప్రదేశాలను అక్కడ నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యకలాపాలను వారు పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు హిల్ కాలనీలోని మీసేవ, పురపాలక సంఘం కార్యాలయం, బిసి గురుకుల విద్యాలయాన్ని పరిశీలించారు. రెండు రోజుల సందర్శనలో భాగంగా ఈ బృందం ఆదివారం నాడు నాగార్జున కొండను సందర్శించనున్నారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐలు దండ శ్రీనివాస్ రెడ్డి ,బైరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, మున్సిపాలిటీకి చెందిన బాలాజీ మహేష్ ఉన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చాలి

- మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



గజ్వేల్ నుండి చౌటుప్పల్ పై నుండి వెళ్తున్న రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌ను తక్షణమే మార్చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి డిమాండ్ చేశారు.శనివారం చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామంలో బోరేం జనార్ధన్‌రెడ్డి 28వ వర్ధంతి మహాసభ నిర్వహించారు.అనంతరం మందోల్లగూడెం ఉమ్మడి 11వ మహాసభ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.10 గుంటల నుండి ఎకరం లోపు భూములను కోల్పోతున్న చౌటుప్పల్ పరిసర ప్రాంత రైతుల కొరకు తక్షణమే అలైన్మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ధికారంలో ఉన్నప్పుడు అలైన్మెంట్ ను మారుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ మాట తప్పిందని దుయ్యబెట్టారు.అలైన్మెంట్ మార్చకపోతే ఎకరానికి రూ.3కోట్ల చొప్పున నష్టపరిహారం కింద రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు రుణమాఫీ చేయక కొత్త రుణాలు బ్యాంకులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ విధానాలు ఈ విధంగానే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన తమ పార్టీ ప్రజా ఉద్యమాలు చేయబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా,చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,చిన్న కొండూరు మాజీ ఎంపీటీసీ చిన్నబోయిన వెంకటేశం, మండల కమిటీ నాయకులు రాగిరి కిష్టయ్య, తడక మోహన్, బొజ్జ బాలయ్య, కొండే శ్రీశైలం, బోరెం నర్సిరెడ్డి, సప్పిడి లక్ష్మారెడ్డి, యాట బాలరాజు, చింతల సుదర్శన్, నందీశ్వర్, లెనిన్‌రెడ్డి, ముత్యాలు, స్వరాజ్యం, కలమ్మ, మాజీ సర్పంచ్ బూరుగు చంద్రకళ శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- జెమిలీ ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-త్రిపురారం



ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం త్రిపురారంలో పార్టీ మండల కమిటీ సమావేశం చందన బోయిన అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు జరిగిన అనేక పోరాటాల్లో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు ప్రజాపోరాటాల్లో ప్రాణాలర్పించారని వారి స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సమరశీల ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జెమిలీ ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఒకరిమీద ఒకరు విమర్శలు చేసుకుని ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. వచ్చే నవంబర్ 10న జరిగే త్రిపురారం పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చందనబోయిన లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, చందనబోయిన రామచంద్రు, వల్లపు వెంకటయ్య, ఎస్ కే జానీ, అన్నపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మూసీ మురికి నీళ్ల కష్టాల్ని తీర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా,భూదాన్ పోచంపల్లి (మ) పిల్లయిపల్లి మక్తాఅనంతారం వరకు మూసీ ప్రక్షాళన చేయాలని శనివారం. రైతులు, కులవృత్తి దారులు మహిళలు, పార్టీలకు అతీతంగా కార్యకర్తలు నాయకులతో కలిసి మూసీ బిడ్జి మీద అవగాహన యాత్రలో ఎంపీతోపాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు డీపీఆర్‌లు లేకుండా కట్టి ఆగం చేశారన్నారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు.మూసీనదిని పీపీపీ ప్రైవేట్ పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి నదికి ఇరువైపులా షాపింగ్‌మాల్స్ కట్టాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు.ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విధంగా కార్యక్రమం చేస్తూ సోషల్‌మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయన్నారు. హైదరాబాద్-రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాల ప్రజలు, మూసీమూసి నది మీద ఉన్న ప్రజలు, చేతివృత్తుల వారు తదితరులు మురికి కూపంలో ఉంటున్నారన్నారు.వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి, వారిని మురికి కూపం నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వం చూస్తుంటే ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలు వారి విషప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్రమోడీ గంగానది ప్రక్షాళన చేస్తే గొప్ప.. మా ప్రభుత్వం తెలంగాణలో మూసీ నది చేస్తే తప్పు..దక్షిణ కొరియా రాజధాని సీయోల్ నగరంలో ఉన్న నదులు వాటి ప్రక్షాళన చేసిన విధానం, వేస్ట్ చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి తదితర వనరుల పునర్వినియోగంపై అక్కడి రివర్ ఫ్రంట్ అధికారులతో చర్చలు సమావేశాలు చేశామన్నారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగంలోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సీయోల్‌లో వినియోగిస్తున్నారన్నారు.సీయోల్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగిచియాన్ నది హైదరాబాద్ మధ్యలో ప్రవహించే మూసీనది లాగా ఒకప్పుడు మురికిమయంగా ఉండేదన్నారు.ఆ నదికి పునర్జీవం పోశారన్నారు.నేడు అత్యంత సుందర నగరంగా సియోల్ మారిందని, తలపెట్టిన మూసీనది ప్రక్షాళనతో హైదరాబాద్ నగరం కూడా మరో సియోల్ నగరంగా మారనుందన్నారు.నాడు మూసి నదికి ఉన్న పరిస్థితి ఏమిటో మన తండ్రులకు తాతలకు తెలుసన్నారు. వెనుకటి రోజులలో ఈ మూసీ నది నీళ్లు తాగే వారట, అట్లాంటి మూసీ నది నీళ్లను నేడు మూగజీవాలు కూడా తాగే పరిస్థితి లేదన్నారు.మూసీ నది పరివాహక ప్రాంతంలో పండినపంటను అమ్ముకునే పరిస్థితి లేదని,కొనేవాళ్ళు కూడా లేరని, తినే వారూ లేరన్నారు. మూసీ నదిలో ఉన్న చేపలను కూడా అమ్ముకునే పరిస్థితి లేదని, తినే పరిస్థితి లేదన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పరివాహక ప్రాంతాలలో ఉన్న కొన్ని గ్రామాలలో కూడా గొర్రెలకు, గేదెలకు సూడి నిల్వక సంతాన ఉత్పత్తి తగ్గిన పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయన్నారు.ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందాం.. భావితరాలకు రక్షణగా ఉందాం... కాపాడుకుందాం..కాబట్టి మీ రైతులందరికీ విన్నపం చేస్తున్నామన్నారు.మూసీ ప్రక్షాళన చేయాలంటే మీ సపోర్ట్ అవసరం ఉందన్నారు.పరివాహక రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీనది ప్రక్షాళనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లాలోని ముఖ్య నాయకులు,భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు, మహిళారైతులు, మూసీ నదిపై ఆధారపడి జీవనం సాగించే చేతువృత్తుల వారు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగమని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని కోరారు. అందుకే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని రక్త దాతల నుండి రక్తాన్ని సేకరించారు. అలాగే తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా తలసేమియా పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు.ఈ శిబిరం నందు యువత, పోలీసు సిబ్బంది కలిసి 200 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వర రావు,ఏ.ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ నరసింహా చారి, సూర్యాపేట డిఎస్పీ రవి, ఆర్ఐ నారాయణ రాజు, సిఐ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని సీఐటీయూ రాష్ట్ర మహిళా కన్వీనర్ యాదమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భిక్షం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఎండి సలీం, అధ్యక్షులు కలకొండ బాబు, ఉపాధ్యక్షులుగా సాపాక స్వామి, సిరిపంగి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు ఉపేందర్, కోశాధికారిగా లింగస్వామి, సహాయ కార్యదర్శిగా శేఖర్, శారద, కందాల శేఖర్, సుక్క అంశమ్మ రమావత్ డిబ్లా, మహిళ కన్వీనర్ కోట జయమ్మ అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సీఐటీయూ బలోపేతం కోసం అహర్నిశలు పని చేస్తామన్నారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల కోసం నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతామని తెలిపారు.

నవంబర్ 2 నుండి శ్రీశైలంకు లాంచీ ప్రయాణం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నుండి శ్రీశైలానికి తెలంగాణ టూరిజం లాంచీ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లుగా టూరిజం అధికారులు శనివారం తెలిపారు. నాగార్జునసాగర్ జలాశయంలో నీరు చేరుకోగానే సాగర్ నుండి శ్రీశైలానికి ప్రతి ఏటా టూరిజం వారు లాంచీలను నడుపుతారు. దీనిలో భాగంగా నవంబర్ 2 శనివారం నుండి లాంచి ప్రయాణాన్ని సాగర్ నుండి ప్రారంభించనున్నారు. దీనికై హైదరాబాద్ నుండి టూరిజం బస్సులో నాగార్జునసాగర్ చేరుకొని ఇక్కడి నుండి లాంచీలో శ్రీశైలానికి బయలుదేరి వెళ్తారు .దీనికి గాను పెద్దలకు 3000 రూపాయలు, పిల్లలకు 2400 రూపాయలు, నాగార్జునసాగర్ నుండి అయితే పెద్దలకు రూ.2000,పిల్లలకు రూ.1600 టికెట్ ధరగా కేటాయించారన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

నవతెలంగాణ-మద్దిరాల

ప్రభుత్వ నిషేధ మాదక ద్రవ్యాలైన డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక కళ బృందం నాయకులు సాయి అన్నారు . శనివారం మండల పరిధిలోని జి కొత్త పెల్లిలో ఏర్పాటుచేసిన మాధాకద్రవ్యాల నిషేధంపై నిర్వహించిన అవగాహన కళాబృంద సదస్సులో పాల్గొని కళాజాతర బృందం పాటల రూపంలో యువత అవగాహన కల్పించారు. కళాబృందం పాటలు నాటకాలు పలువురను ఆనందింప చేశాయి. ఈ కార్యక్రమంలో, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు వెన్నెల నాగరాజు, మాగి శంకర్, గడ్డం ఉదయ్, మేడిపల్లి వేణు, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, గజ్జి మంజుల, సిరిపంగి రాధా, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

భూసేకరణ పనుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో శనివారం తిరుమలగిరి మండలం తాటిపాముల నందాపురం, తిరుమలగిరి, అనంతారం గ్రామాలకు జనగాం జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు రిజర్వాయర్ నుండి కింది గ్రామాలకు నీరు రావడానికి కాలువలకు భూసేకరణ పనులను ఐబి అధికారులు శనివారం పరిశీలించారు. జనగాం జిల్లా ఇరిగేషన్ ఎస్ ఈ సుధీర్, ఈ ఈ నవీన్,జేఈ విద్యాసాగరులు కలిసి చెన్నూరు రిజర్వాయర్ నుండి లక్ష్మక్క పల్లి, రామన్నగూడెం, మొండ్రాయి నుండి సూర్యపేట జిల్లాకు చెందిన తాటిపాముల, నందాపురం, చెరువులోకి నీళ్లు రావడానికి కాలువలకు భూ పరిశీలన చేశారు. అలాగే నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలం కొత్తపల్లి, వస్తకొండూర్, గ్రామాలకు గల కాలువలను పరిశీలించి ఎండాకాలంలో రైతులకు సాగునీటి ఎద్దడి రాకుండా దిగువ ప్రాంతాలలో ఉన్న రైతులకు నీళ్ల అందించేలా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తాటిపాముల, మొండ్రాయి గ్రామ రైతులు ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, చెరుకు సోమయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

మదర్‌థెరిస్సా సొసైటీ సేవలు ఎంతో గొప్పవి

- చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



నిరుపేద అనాథలకు మదర్‌థెరిస్సా తెరెసా సొసైటీ సేవలు ఎంతో గొప్ప వని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం చౌటుప్పల్ లోని అనాథ ఆశ్రమంలోని 600 మంది మానసికవికలాంగులకు హైదరాబాదుకు చెందిన మదర్ తెరెసా సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 4 లక్షలు విలువైన నిత్యావసర సరుకులు,నూతన వస్త్రాలు, దుప్పట్లు గీజర్లు ఫ్యాన్లు ఆయన చేతులమీదుగా శనివారం పంపిణీ చేసి మాట్లాడారు.సమాజంలో ఆదరణ లేక మానసికంగా అనారోగ్యంతో ఎంతోమంది నిరుపేదలు బాధలు పడుతున్నారని తెలిపారు. రోడ్ల వెంట చెత్తకుప్పల వెంట తిరుగుతూ ఆకలితో అలమటిస్తున్నారని తెలిపారు. అలాంటి వారి ఆకలి బాధ తీర్చేందుకు, వారి జీవితాల్లో సంతోషం నింపేందుకు మదర్ తెరెసాను ఆదర్శంగా తీసుకుని ఈ సొసైటీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సొసైటీని ఆదర్శంగా తీసుకుని తమ శక్తి మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.తాము సైతం సేవా కార్యక్రమాలు పోలీసు శాఖ ద్వారా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.అనాధ ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్ మాట్లాడుతూ అనాథల ఆకలి తీర్చేందుకు నిత్యావసర సరుకులు సరఫరా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించే సహకారాన్ని అనాథల ఆకలి తీర్చేందుకే వినియోగిస్తామన్నారు. ఈ పుణ్యం దాతలకే దక్కుతుందన్నారు. మదర్‌థెరిస్సా సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ అవసరమైన వారికి సేవ చేస్తే ఆత్మసంతృప్తి లభిస్తుందని దేవుడి ఆశీర్వాదం దొరుకుతుందన్నారు.సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎలీషా మాట్లాడుతూ 23 ఏండ్లుగా తమ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యాభివృద్ధికి మహిళా సంక్షేమానికి, వృద్ధులను చేరదీయడానికి,అనాథల పునరావాసానికి తమ సొసైటీ ద్వారా సేవలందిస్తున్నామని వివరించారు.సొసైటీ డైరెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మదర్‌థెరిస్సా చెప్పిన సిద్ధాంతాన్ని తాము ఆచరణలో పెడుతున్నామని తెలిపారు.సామాజిక కార్యకర్తలు పర్నె శివారెడ్డి,సుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.అనాథలకు నిత్యావసర సరుకులు అందించినందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మదర్‌థెరిస్సా సొసైటీ అధ్యక్షుడు కిరణ్ ప్రధాన కార్యదర్శి ఎలీషా డైరెక్టర్ సుధీర్‌లను మధుసూదన్‌రెడ్డి సన్మానించారు.



డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పలువురు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ సేవించినట్లయితే 1908కు సమాచారాన్ని అందించాలని మన సమాజంలో మన గ్రామంలో మీ వంతుగా డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. వి శ్రీదేవి జి జిల్లా డ్రగ్స్ కోఆర్డినేటర్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి మల్లేష్ మాట్ల. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్, విమల, రమేష్, శ్రీరాములు, ప్రసన్న, వీరన్న, నాగన్న, ప్రశాంతి ఉన్నారు.

నవీన పద్ధతులతో లాభసాటి వ్యవసాయం

నవతెలంగాణ-నకిరేకల్

నవీన పద్ధతుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వ్యవసాయాన్ని అత్యంత లాభసాటిగా మార్చవచ్చని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన చార్యులు డా.బెల్లి యాదయ్య పేర్కొన్నారు. కళాశాల సైన్సు విభాగం ఆధ్వర్యంలో శనివారం కట్టంగూరు మండలం చెర్వుఅన్నారం, ఐటిపాముల గ్రామాలలో వ్యవసాయ క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఎప్పుడూ రైతుకు నష్టం చేయదన్నారు. వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, హరిత, శ్రీనివాసచారి, శంకర్, శివ శంకర్, నరసింహ చారి, శ్రీను, సతీష్, సిబ్బంది సయ్యద్ ,కార్తీక్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శిగా దూపటి వెంకటేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం గుండ్లగూడం గ్రామంలో శనివారం జరిగిన సీపీఐ(ఎం) మండల 8వ మహాసభలో ఆలేరు మండల కార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సమక్షంలో ఎన్నికయ్యారు. గతంలో తూర్పుగూడెం సర్పంచ్‌గా పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దూదిగామ వీరయ్య ఇటీవల మృతి చెందగా.. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధరూర్ యోగ నందాచార్యులు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం గ్రామ శాఖ అధ్యక్షులు కుంటిగొర్ల శ్రీనివాస్, భాషోపలు శ్రీనివాస్, బొరోజు ఉపేందర్, వెన్నమళ్ల శ్రీను,మల్యాల గుట్టయ్య, ఆడెపు క్రిష్ణ, యూత్ అధ్యక్షులు బన్వరి ఉపేందర్, చామకూరి ప్రశాంత్, సతీష్, మహేష్, నవీన్, సాయి, వెంకన్న, ఉపేందర్, జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న

పీఆర్వోలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-దేవరకొండ



ముందస్తు ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల పీఆర్వోలపై వారికి సహకరిస్తున్న ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశం పీఏ పల్లి మండల కేంద్రంలో డివిజన్ అధ్యక్షులు రమావతు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో శ్రీచైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలు అప్పుడే 10వ తరగతి చదువుతున్న ప్రయివేటు విద్యా సంస్థలలోకి వెళ్లి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు అడ్మిషన్లు తీసుకుంటే ఫీజులో రాయితీ ఇస్తామంటూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తు అడ్మిషన్లకు సహకరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని తక్షణమే జిల్లా డీఈవో విద్యాశాఖ మరియు జిల్లా కలెక్టర్ ఆ విద్యాసంస్థలకు ముందస్తు అడ్మిషన్లను నిలిపివేయలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఏ ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేసిన ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వేంకటేష్, ఇద్ది రాములు, జై చరణ్, పొట్ల రాకేష్, దున్న రవి, సంతోష్, సాయితేజ, జన్నలగడ్డ చరణ్, హేమంత్ పాల్గొన్నారు.

బస్‌డిపో నుండి నూతన సర్వీసులు

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రయాణికుల సౌకర్యార్థం డిపో నుండి వివిధ రూట్‌లలో నూతన సర్వీసులను ప్రవేశపెట్టడం జరుగుతుందని కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ డి.సురేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4 నూతన డీలక్స్ బస్సులు సూర్యాపేట నుండి నల్లగొండకు వయా తాటికల్ సూరారం మీదుగా సూర్యాపేట నుండి ఉదయం 6:15 నుండి నల్గొండలో సాయంత్రం 7.30 ల వరకు ప్రతి 40నిమిషాలకు ఒక బస్సును నడు పబడునని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు సూర్యాపేట నుండి వయా నూతనకల్, సంగేమ్, తుంగతుర్తి, పస్తాల,తిరుమలగిరి, మోత్కూర్, భువనగిరి మీదుగా జగద్గిరిగుట్టకు బయలుదేరి అక్కడినుండి తిరిగి ఉదయం 4గంటలకు ఇదే మార్గంలో సూర్యాపేటకు బయలుదేరునని పేర్కొన్నారు. తేదీ 28 సోమవారం నుండి కార్తీక మాసం సందర్భంగా ఉదయం 5.00గంటలకు, 9.40 నిలకు శ్రీశైలం బయలుదేరునని శ్రీశైలం నుండి ఉదయం 4.30ని లకు, మధ్యాహ్నం 2గంటలకు తిరిగి సూర్యాపేటకు బస్సు వస్తుందని పేర్కొన్నారు.వేములవాడకు ఉదయం 5. 30ని లకు మధ్యాహ్నం 3.00 గంటలకు వేములవాడ నుండి సూర్యాపేటకు ఉదయం 5.00గంటలకు మధ్యాహ్నం 12.30లకు బయలుదేరునని తెలిపారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా పంచారామాలకు అరుణాచలానికి ప్రత్యేక డీలక్స్ బస్సులను నడపబడునని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ సూర్యాపేట బి.సైదులు ని 7989225791, 7382835445, 7382836177 నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.



పౌరులు సమాజ సంరక్షణకు కంకణబద్ధులు కావాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజల మాన ప్రాణాలను కాపాడడంలో, విధి నిర్వహణలో తమ జీవితాలను పణంగా పెట్టి అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని పౌరులు సమాజ సంరక్షణకు కంకణబద్ధులు కావాలని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక రుగ్మతలు తిష్టవేసి యువతను, మహిళలను, విద్యార్థులను చెడుదారి పట్టించి, వారి భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి నేటి సమాజంలో విలయతాండవం చేస్తుందని, విద్యార్థులతో పాటు యువతను బలిపశువులు చేస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు అప్రమత్తంగా ఉండి విద్యార్థులు ఒక్కదారి పట్టకుండా చూడాలని సూచించారు. వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, ఉపాధ్యాయులు మురళి, రశీదు, శ్రీనివాస్, నరేష్, ప్రవీణ్, జానకి, ఉమారాణి, మహాలక్ష్మి, పూనమ్ దాస్, మానస, వినోద, మమత, విజయలక్ష్మి, అస్మా, సంధ్య శ్రావణి, ఫారియా, లావణ్య, శృతి, చైతన్య, శైలజ, శ్వేతా, లావణ్య, సుమలత, రేణుక, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 10.11వ తేదీల్లో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు

నవతెలంగాణ-రామన్నపేట

నవంబరు 10,11వతేదీలలో వలిగొండ మండల కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహించే డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ నాగటి ఉపేందర్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము కోరారు.మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోనూ అవినీతి అక్రమాలను అరికట్టడంలో యువజన పాత్ర గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రావణ్‌కుమార్, మండల నాయకులు మునుకుంట్ల లెనిన్, కూరెళ్ళ వినయ్‌చారి, గుండాలసుందర్, మేడి గణేష్, గట్టు జ్యోతిబసు, కూనూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో హైదరాబాద్‌కు చెందిన కర్నాటి అనిల్-స్వప్న దంపతులు సమకూర్చిన నిత్యావసర వస్తువులను సీవియర్ డిజబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వెన్నెముక తీవ్ర వైకల్యం కలిగిన 50 మందికి రూ.2వేల విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ, వికలాంగులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేయించాలి

నవతెలంగాణ-గుండాల

మండలంలోని రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి నివారణా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు.శనివారం నూనెగూడెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.నూనెగూడెం గ్రామంలో సుమారు 250 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ గన్న మాధవరెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్,గోపాలమిత్రలు గోవిందు,కృష్ణ,నరేష్,శేఖర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి విభాగం నాయకునికి ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

ఎన్ఎస్‌యూఐ మోత్కూర్ మండల అధ్యక్షుడు నిమ్మలశ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో హస్పిటల్‌లో చికిత్స పొందుతుండడంతో ఆయన్ను శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే పరామర్శించి తక్షణసహాయం కింద రూ.10,000 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు రామచంద్రు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.సమీర్, మండల కాంగ్రెస్ నాయకుడు జినుకల కనకయ్య,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్‌రెడ్డి, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మెంట సురేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బీసు రాహుల్, శ్రీను,నర్సింహారాజు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సువెన్ ఫార్మ సూటికల్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నర్సయ్య మాట్లాడుతూ సైన్స్ అనేది ప్రకృతి నియమాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించే పద్ధతి అని అన్నారు. సైన్స్ ప్రయోగాలు, మానవ భాగాలు, విద్యుత్ తయారీ, సూర్య, చంద్ర గ్రహణాలు ఎలా ఏర్పడతాయనే విషయాలను సువెన్ సంస్థకు చెందిన సిబ్బంది ప్రయోగాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు మామిడి వెంకన్న మాట్లాడుతూ శాస్త్ర ప్రయోగాల ద్వారా జ్ఞానాన్ని పొందుతుంది అని అన్నారు. సైన్స్ అనేది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ వెంకటేశ్వర్లు, విప్లవకుమార్, సంస్థ సిబ్బంది మామిడి వెంకటేశ్వర్లు, స్వరూప, గురువయ్య పాల్గొన్నారు.

'ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తా'

నవతెలంగాణ-వలిగొండ

మండల ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆ సంఘం మండలఅధ్యక్షులు బెలిద నాగేశ్వర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని దేవి శ్రీగార్డెన్‌లో నిర్వహించిన ఆర్యవైశ్యసంఘం మండల సమావేశం నిర్వహించి మండల, పట్టణ నూతన కమిటీలను ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షునిగా బెలిద నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా గొరంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అపిశెట్టి సంతోష్, కోశాధికారిగా గజ్జెల అమరేందర్, పట్టణ కమిటీ అధ్యక్షునిగా దోగిపర్తి సంతోష్‌లను మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నాగేశ్వర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ఆర్థికంగా రాజకీయంగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికల పరిశీలకులుగా బెజుగం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, బెలిద శ్రీనివాస్, పోకల రమేష్, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి అశోక్, పొద్దుతురు లక్ష్మీనర్సయ్య, బెలిద లక్ష్మీనర్సయ్య కొడితాల నాగరాజు, పంతంగి కిష్టయ్య, గుండె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలను వేయి ంచాలని పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ అన్నారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు నివారణ టీ కా లను వేశారు ఈ కార్యక్రమంలో, యాకయ్య, వాకా సుధాకర్ కుంభ రామ్మూర్తి వాకా సైదులు తొట్ల శ్రీ రాములు ఆకుల సోమయ్య రాసాని శేఖర్‌లు ఉన్నారు.

'రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ కమిటీలువేయాలి'

నవతెలంగాణ-గుండాల

రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ గ్రామ కమిటీలు వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శనివారం మాసాన్‌పల్లి గ్రామశాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం వేసే గ్రామ కమిటీల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అర్హులైన పేదలందరికి అందే విధంగా పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. 15 ఏండ్లుగా సొంతిండ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.రాజకీయ జోక్యం వల్ల అర్హులైన వారు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని పేదలందరికి ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,



మహిళా, యువజన సంఘాలను భాగస్వామ్యం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు .ఈ సమావేశంలో బత్తిని భిక్షం,మెండెగుజ్జుల సోమయ్య,కన్నెబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

నల్లగొండలో డిసెంబర్ 30న బహిరంగ సభ

సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దోపిడీ లేని వ్యవస్థ కోసం సమ సమాజ స్థాపన కోసం నాడు స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగంలో నిలిచి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అన్నారు. సీపీఐ వంద సంవత్సరాల సందర్భంగా శనివారం స్థానిక మగ్దూం భవన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ శతవార్షికోత్సవ రాష్ట్ర ప్రారంభ సభ సన్నాహక సమావేశం యాద్రాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అధ్యకతన జరిగింది. ఈ సమావేశానికి పల్లా వెంకటరెడ్డి ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భావించి బ్రిటీష్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాడి ఎన్నో నిర్భంధాలను, కుట్రలను, జైలు జీవితాలను ఎదుర్కొని త్యాగాలు చేసిందన్నారు. వెట్టిచాకిరి విముక్తి కోసం,నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటం నడిపి 4500 మంది అమరత్వంతో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి వేలాది గ్రామాలను రజాకార్ల కబంధాస్త్రాల నుండి విముక్తి కలిగించిందన్నారు.సీపీఐ ఏర్పడి వంద ఏండ్లలో అడుగుపెడుతున్న



సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రారంభ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సినియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని యాదగిరావు,నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్,భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మంద పద్మా రెడ్డి జన్మదిన సందర్భంగా 9వ తరగతి లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి 1500 ద్వితీయ ర్యాంక్ సాధించిన ఇద్దరు విద్యార్థినులకు 750 చొప్పున మరియు 9వ తరగతి పిల్లలందరికీ సుమారుగా 70 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ డాక్టర్ రమేష్, మాజీ అధ్యక్షులు మరియు గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్, లయన్ మంద పద్మా రెడ్డి, కృష్ణమాచారి,అయిత శ్రీనివాస్,గిరి గౌడ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోసారి గెలిపించాలి

నతెలంగాణ-అర్వపల్లి



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ నాయకులు శనివారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి నోముల వెంకటేశ్వర్లు, కోశాధికారి యా శేఖర్, కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు, జటంగినాగయ్య, వీరన్న నిర్మలా తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు

నవతెలంగాణ-మునుగోడు

బెటాలియన్ లో ఉద్యోగాలు చేస్తున్న పోలీసులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేపడుతుంటే మద్దతు తెలిపేందుకు వెళ్తున్న నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని శనివారం అరెస్టు చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు అరెస్టులతో ఆపలేరన్నారు. బెటాలియన్ కానిస్టేబుల్ లకు మద్దతు తెలిపేందుకు వెళ్తుండగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసే పోలీసులకే రక్షణ లేదంటే ఇది ప్రజా ప్రభుత్వమా అని నిలదీశారు.కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారు.అరెస్టయి విడుదలైన కంచర్ల భూపాల్‌రెడ్డికి, మాజీ నల్గొండ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి, తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్‌కు బీఆర్ఎస్ మునుగోడు నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈద నిర్మల శరత్‌బాబు, మాజీ సర్పంచ్ గజ్జలబాలరాజు,బీఆర్ఎస్ మండల నాయకులు ఎం అంజయ్య, మాజీ ఉపసర్పంచులు మేకల శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లంకి యాదగిరి, ఎడవెల్లి సురేష్, నియోజవర్గ యువజన నాయకులు అయితగోని విజయగౌడ్, నందిపాటి వెంకన్న, బోయపర్తి సురేందర్ తదితరులు ఉన్నారు.

ఎంఈఓ జంగిటి కృష్ణకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో సుదీర్ఘకాలం మండల విద్యాధికారిగా చక్కటి విధులు నిర్వహించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీ పై వెళ్లిన ఎంఈఓ జంగిటి కృష్ణకు శనివారం రాజపేట ఎమ్మార్సీ తరపున ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, విజయలక్ష్మి, వసంత, కిరణ్మయి,కోటిరెడ్డి, ప్రభాకర్, జయంత, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు సుబ్బరాజు, లెనిన్, కనకయ్య, నమిల భరత్‌కుమార్‌గౌడ్, ఎంఆర్ సి.సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొని కృష్ణ సేవలను కొనియాడారు.శాలువా జ్ఞాపిక పూలదండలతో ప్రత్యేక బహుమతులతో జంగిటి కృష్ణను పలువురు సత్కరించారు.